www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
శుక్రవారం 4 జులై 2025
సంపుటి :07 సంచిక : 38 , పేజీలు : 12 వెల:రూ. 5/-



గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆదిలాబాద్‌లోని మెజార్టీ వార్డులలో రోడ్లు, మురికి కాలువలు లేక

## ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



# బాలానగర్ నాలా ఆక్రమణల పై సత్యం శ్రీరంగం ఫిర్యాదు..

**- నాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్..**

**- నాలాల పై ఆక్రమణలను తొలగించి ప్రజలకు వరదల నుంచి విముక్తి కలిగించాలి....**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్..**

**కూకట్ పల్లి జూలై 3 వెలుతురు:**

నాలాలపై ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో తొలగించి ప్రజలకు వరదల నుంచి విముక్తి కలిగించాలని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ నాల పై శ్రీరంగం ఫిర్యాదు మేరకు గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బాలానగర్ నాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బాలానగర్ లోని క్షేత్ర స్థాయిలో సాయి నగర్, వినాయక్ నగర్, చెరబండ రాజు నగర్ లలో రంగనాథ్ పర్యటించి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు పెద్ద ఎత్తున చెరువులు, నాళాలు కబ్జాలను ప్రోత్సహించిందని, వర్షాల కారణంగా జన జీవనం అతలాకుతలం అయిందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్న చర్యలు చేపట్టలేదని ఆనాటి మున్సిపల్ శాఖమంత్రి కేటీర్, కలెక్టర్, కమిషనర్ లకు ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదు అన్నారు. బాలానగర్ నాలా ఆక్రమణలు అన్ని తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈ నాలా వల్ల ఇళ్లలోకి నీళ్లు చేరి కళ్యాణ్ నగర్, చెరబండ రాజు కాలనీ, రాజు కాలనీ, వినాయక్ నగర్ మునిగిపోతున్నాయని గతంలో



బిఆర్ఎస్ హయాంలో అనేక సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించు కోలేదు అని రంగనాథ్ ఇప్పుడైనా సరే సామాన్య ప్రజలకు న్యాయం చేసి, నాళాల పై కబ్జాలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, యూగేందర్ రెడ్డి, ఆకుల నరేందర్, పులి శివకుమార్ గౌడ్, మధు మోహన్, భరత్, కల్యాణ నగర్ సంక్షేమ సంఘము అధ్యక్షులు యూసఫ్ భాయ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, మహేందర్, శేఖర్ గజానంద్, జల్లా శివ, సాయి భారతి, రవి గౌడ్, సదా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్, అనిల్, సత్యపాల్, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా సాగర్ రెడ్డి



**మేడిపల్లి జూలై 02:**

మేడిపల్లి మండల జర్నలిస్టుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సైరెడ్డి సాగర్ రెడ్డి అన్నారు.గురువారం మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సాగర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం,జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపుదల గురించి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ కార్పొరేటర్ కెఎం. గౌరీష్



**కుత్బుల్లాపూర్ వెలుతురు జూలై 03:**

గురువారం రోజున 131- కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్.టీ.ఆర్ నగర్ కు చెందిన బాణాల ప్రమీల (32) భర్త రామ్ కుమార్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.00 లక్ష రూపాయలను మంజూరు చేయించగా గురువారం రోజున కుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ గారి కార్యాలయం నందు మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ గారి చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు నార్లకంటి బాలయ్య, సదానంద్ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారి కృపా కటాక్షాలు భక్తుల అందరి పై ఉండాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**గాజుల రామారం వెలుతురు జూలై 03:**

గురువారం రోజున 125 – గాజుల రామారం డివిజన్ షిరిడి హిల్స్ లో వారాహి అనుగ్రహ పీఠం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మహిమాన్విత అమ్మవారైన వారాహి అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, కోశాధికారి బాల కిషన్, కాలనీ వాసులు ప్రభాకర్ రావు, యశస్వి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, తెలంగాణ సాయి, సుంకరి చందు, చిన్నా చౌదరి, కరుణాకర్ రాజు, ప్రసాద్, మహేష్, శివా నాయక్, జునైద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి సమక్షంలో ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, తారా సింగ్ జన్మదిన వేడుకలు





**జీడిమెట్ల డివిజన్ వెలుతురు జూలై 03:**

గురువారం రోజున 132 – జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, 125 – గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ తారా సింగ్ తమ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... నేడు పుట్టినరోజులు వేడుకలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, తారా సింగ్ లకు నా శుభాశీస్సులు, రానున్న రోజుల్లో ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేస్తూ మరింత మంచి పేరుప్రఖ్యాతలు సాధిస్తూ పార్టీ అభివృద్ధికై పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, తెలంగాణ సాయి, కాలే నగేష్, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, ఆటో బలరాం, కాలే గణేష్, శ్రీనివాస్, శేఖర్, విజయ్ హరీష్, ఇందిరా రెడ్డి, అరుణా రెడ్డి, శివా నాయక్, ప్రసాద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

**కూకట్ పల్లి జూలై 3 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోని మొగులమ్మ కాలనీ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి గురువారం కాలనీలో పాదయాత్ర చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొగులమ్మ కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు ఇటీవలే పూర్తయ్యాయని త్వరలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు మొదలుపెట్టి యుద్ధప్రాతిపదికన నాణ్యమైన సీసీ రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు పూర్తయిన సీసీ రోడ్లను మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందించాలని సంబంధిత అధికారులకు



సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామ కృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, జాన్, భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, ప్రదీప్, కటికరవి, కృష్ణ, నరసింహ, ప్రసాద్, శ్యామ్సన్, విక్రమ్, కనకయ్య, నాగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్స్ రవి కుమార్, శ్రీనివాస్, సూపర్వైజర్ శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్



**కూకట్ పల్లి జూలై 3 వెలుతురు:**

భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ ఎం. రామచంద్ర రావు ని వారి నివాసంలో గురువారం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రామ్ చందర్ రావు సుదీర్ఘ కాలం పాటు రాజకీయాలలో ఉండి తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఉస్మానియా విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి లాటి తూటాలను ఎదుర్కొని నిలబడ్డ నిక్కర్సైన నాయకుడు రామచందర్ రావు అన్నారు. విప్లవ విద్యార్థి సంఘాలు, నక్సలైట్ల ఎదురుదెబ్బలను సైతం తట్టుకొని తన జీవితం దేశం కోసం అర్పితం అంటూ ఎంతటి త్యాగానికైనా సిద్ధమైనటువంటి వ్యక్తి రామచందర్ రావు అన్నారు. ఇలా అనేక ఉద్యమాలు సాగించి భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు క్రియాశీలకంగా పనిచేస్తూ ఎమ్మెల్సీగా గెలిచి తెలంగాణలో ఉన్న యువత సమస్యలపై అసెంబ్లీలో గల మేత్తిన నాయకుడిగా అలాగే న్యాయవాదిగా కూడా పార్టీ కార్యకర్తలకు అండదండగా నిలిచి పార్టీ కోసం పని చేసిన వ్యక్తి రాష్ట్ర అధ్యక్షుడు అవడం సంతోషకరమన్నారు.

## ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ లో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలి

**- రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 03:**

గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తారీకు శుక్రవారం నాడు ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ లో అనుమతులు ఇవ్వాలని తెలంగాణ సెంట్రల్ జోన్ డీజీపీ గారికి మరియు చిక్కడపల్లి దోమలగూడ సిఐ గారికి కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది విషయం 2019 నుంచి 24 వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ల పెండింగ్ బిల్లు గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినిపించిన మా సమస్య పరిష్కారం అయితలేదు డబ్బులు వడ్డీలకు తెచ్చి అభివృద్ధి పనులు చేసి బిల్లులు రానందువల్ల కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు సర్పంచిగా పదవి చేసిన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నవి ఇప్పుడు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితుల్లో ఉన్నారు కావున ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా చౌక్ సర్పంచు లు ధర్నా చేసేందుకు అవకాశం ఇవ్వగలరని కోరుచున్నాము తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య సహాయ కార్యదర్శి కేశబోయిన మల్లయ్య ఎల్లారెడ్డి అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చెత్త వేయకుండా చర్యలు తీసుకోండి..

### మున్సిపల్ కమిషనర్ కు బీజేవైఎం నేత దేవరకొండ అజయ్ వినతి...

**కరీంనగర్ వెలుతురు జూలై 03:**

కరీంనగర్ బైపాస్ రోడ్ బొమ్మకల్ (కృష్ణానగర్) ప్రాంతంలో ఇళ్ల మధ్యనే నగరంలోని చెత్త ను వేస్తూ, మరో డంపింగ్ యార్డ్ లా కృష్ణానగర్ ను తయారు చేస్తున్నారని , ఇక్కడి ప్రాంతంలో చెత్తను వేయకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం రోజున బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అజయ్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా నగర పాలక సంస్థ కు చెందిన ట్రాక్టర్లు చెత్త ను తీసుకువచ్చి కృష్ణ నగర్ లో వేస్తున్నారని తెలిపారు. బైపాస్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ మాదిరిగా ఇక్కడి కృష్ణానగర్ ప్రాంతం కూడా డంపింగ్ యార్డ్ మాదిరిగా తయారయ్యే అవకాశం ఉందన్నారు. చెత్తను ఇక్కడి ప్రాంతంలో వేయడంతో కృష్ణానగర్ తో పాటు హౌసింగ్ బోర్డ్ , మధుర నగర్ కాలనీ , ప్రియదర్శని కాలనీ , విజయనగర్ కాలనీ లాంటి అనేక ప్రాంతాలలోని సుమారు 1000 కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలో వేస్తున్న చెత్త వల్ల దుర్వాసన వస్తుందని, అలాగే కాల్చడంతో దట్టమైన పొగలతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకే కృష్ణానగర్ ఇళ్ల మధ్యలో వేస్తున్న చెత్తను వెంటనే ఆపించడానికి మున్సిపల్ కమిషనర్ , అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఇకపై కృష్ణానగర్లో చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



ఇందుమూలంగా మీడియా ముఖంగా తెలియచేయునది ఏమనగా... హయత్ నగర్ ఎక్సయిస్ స్టేషన్ పరిధిలో వివిధ రకాల కేసులలో పట్టుబడ్డ (09) వాహనాలు,(9 టూ వీలర్లు ) చట్ట ప్రకారం నిబంధనల మేరకు 05.07.2025 నాడు ఉదయం 11 గంటలకు వేలం వేయడం జరుగుతుందని, తగిన సమాచారం కోసం (8712658743) కి ఫోన్ ద్వారా గానీ, లేదా నేరుగా గానీ సంప్రదించగలరని హయత్ నగర్ ఎక్సయిస్ సి.ఐ., ధనవంత్ రెడ్డి గారు తెలిపారు.

**హయత్ నగర్ వెలుతురు జూలై 03:**

## ఎమ్మెల్సీ కవిత గారు ఏ పార్టీ లో ఉన్నారు, బిఆర్ఎస్ లోనే ఉంటే బిఆర్ఎస్ లో మీ పొజిషియన్ ఏంటి.

**- ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడికి లేఖ ఎలా ఏ హోదాలో రాశారు?**





**హైదరాబాద్ వెలుతురు జూలై 03:**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో స్థానిక సంస్థల్లో 33% కాంగ్రెస్ అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చాక మీ బాపు 22% కి కుదిస్తే ఎందుకు మాట్లాడలేదు. మీరు ముందు మీ నాయనను పార్టీ అధ్యక్షుణ్ణి బీసీ చేయమను తరువాత ప్రశ్నిచ్చు. మీ ప్రశ్నించే నైతిక హక్కును ప్రూవ్ చేసుకో అధికారం కోల్పోగానే బీసీలు గుర్తుకు వచ్చిండ్రు. మీ లిక్కర్ మరకలు తొలగించుకొనిక బీసీ లను వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. పదేండ్లు అధికారంలో ఉండి మీరు బీసీ లకు చేసింది ఏంటో చెప్పు కవిత... మీ పాలనలో బిసి పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు బీసీ లపై హత్యాచారాలు జరిగినప్పుడు నీ నోరు ఎందుకు మెదపలేదు కవిత.. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టు కొని కుల ఘనన చేసి ఇంపీరికల్ డేటా చేసి అసంబ్లీలో బిల్లు పెట్టి అన్ని పార్టీల మద్దతుతో గవర్నర్ కి పంపి కేంద్రానికి పంపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మీ పోరాటం ఆరాటం రాస్తా రోకోలు రైలు రోకోలు కేంద్రం మీద చేయు కవితమ్మ.

## ఐకమత్యంతో పనిచేస్తూ రాజీవ్ గృహకల్ప అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు పనిచేయాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ వెలుతురు జూలై 03:**

గురువారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి 2 బి.హెచ్.కే – 7వ బ్లాక్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప లోని లబ్ధిదారుల సమస్యలు, బాగోగులను తెలుసుకుంటూ ఐకమత్యంతో రాజీవ్ గృహకల్పను అభివృద్ధి చేసుకునే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. రాజీవ్ గృహకల్పలో సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గ సభ్యులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు దుర్గాప్రసాద్, ముఖ్య సలహాదారులు మద్దెల సత్యనారాయణ, సలహాదారులు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి సత్యవతి, కోశాధికారి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, సంయుక్త కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు సజ్జు, కార్యనిర్వా కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా గురువారం రోజున ఎన్ రామచందర్ రావు గారి ని వారి నివాసంలో పూల బొకేతో, శాలువతో సన్మానం చేసిన తూళ్ళ వసంత నరసింహ గౌడ్ తూర్కయంజాల్ బిజెపి మున్సిపల్ మాజీ అధ్యక్షులు

**తూర్కయంజాల్ వెలుతురు జూలై 03:**

www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 4 జూలై 2025
సంపుటి :07 సంచిక : 38 , పేజీలు : 12 వెల:రూ.5/-

## అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

- మంత్రి పదవులు రానందుకు చింతవద్దని హితవు



**హైదరాబాద్,జూలై3( వెలుతురు):**
రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కని అసంతృప్త ఎమ్మెల్యేలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. గురువారం రాత్రి తాజ్ కృష్ణా హోటల్‌లో ఖర్గేను ఎమ్మెల్యేలు ప్రేమసాగర్

# పెట్టుబడుల ఆకర్శణలో ముందున్న తెలంగాణ

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్






**రంగారెడ్డి,జులై 3( వెలుతురు):**
హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు.మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

- ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ
- వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

## పైరసీపై కఠిన చర్యలు

- ఫ్‌డీసీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- సినిమా ఇండస్టీ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు



## యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్ధతే కారణం

- నిల్వ, సరఫరా ప్రణాళికలో వైఫల్యం
- వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం దారుణం
- మండిపడ్డ బిజెపి ఎంపి డికె అరుణ



## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

**చికిత్స కోసం యశోదాలో చేరిక**

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు... పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు




**న్యూఢిల్లీ,జులై 3( వెలుతురు):**
భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామనీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు

## బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం


- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**హైదరాబాద్,జూలై3( వెలుతురు):**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా

## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**శ్రీనగర్,జూలై3( వెలుతురు):**
కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మార్గాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది.3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి


## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు



**హైదరాబాద్,జులై 3( వెలుతురు):**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం

# వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం

- తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు
- దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా
- 200 టిఎంసిల వృధా జలాలో బనకచర్లకు ప్లాన్
- వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు
- జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు
- సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత
- మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం
- కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు



**కుప్పం,జూలై3( వెలుతురు):**
తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్టలని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను

# సంపాదకీయం..

## పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగు చూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజీసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడంతోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తున్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని, యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

# ప్రజల పోరాట ఫలితమా లేదా నాయకుల రాజకీయ ప్రయోజనమా?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ, ప్రజల ఆశలూ, ఆకాంక్షలూ నెరవేర్చే పాలన వచ్చింది అనే భావన మరింత అసంతృప్తిని పుట్టిస్తోంది. పదేళ్ల తెలంగాణ పాలనలో నిజంగా రాష్ట్ర త్యాగాలకు గౌరవం దక్కిందా? లేక కొన్ని వ్యక్తులు, పార్టీల స్వార్థానికి అది ఆయుధంగా మారిందా? అనే సందేహం ప్రజలలో పెరిగిపోతోంది. ఉద్యమ సమయంలో "జై తెలంగాణ" అంటూ ముందుండిన నాయకులలో చాలా మంది అధికారంలోకి వచ్చాక ప్రజలే మర్చిపోయారు. త్యాగాల మాటలు గొప్పగా చెబుతారు గానీ, ఆ త్యాగాలను ఆచరణలో నిలబెట్టే ప్రయత్నాలు కనిపించవు. ఉద్యమ సమయంలో విద్యార్థులు, యువత, రైతులు ఇచ్చిన బలిదానాలు అధికారంలోకి వచ్చినవారికి మాత్రం పదవుల సౌకర్యంగా మారాయి. విద్య, ఉపాధి, నీటి సమస్యలు, ఆరోగ్య సదుపాయాలు వంటి ముఖ్య అంశాలు పక్కన పడేసి, పదవుల పొలిటికల్ హవా పెరిగింది.రాష్ట్రంలో అధికారాన్ని గుత్తాధికారంగా వాడుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఉద్యమ ఫలితాన్ని ఒక పార్టీ మాత్రమే స్వంతంగా మలుచుకొని, ఇతరులను తరిమేసే ధోరణి తీసుకుంది. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకం. ముఖ్యంగా ఉద్యమంలో పాల్గొన్న సామాన్యులైన యువతకు, బడుగు వర్గాల వారికి అధికారంలో ప్రతినిధిత్వం రావడం లేదు. రాజకీయ పునాదులపై కూర్చున్న పాలకులు సామాజిక న్యాయాన్ని మరచిపోయారు.

### ఈ పరిస్థితుల్లో ప్రధానంగా ఒక ప్రశ్న మిగిలిపోతుంది - ప్రజలకు లాభం ఏంటి?

ఉద్యమం ద్వారా వారు ఆశించిన ఉద్యోగాలు, ఉచిత విద్య, సముచిత సాగు నీరు, తాగునీరు, ఖచ్చితమైన ఆరోగ్య పరిరక్షణ, పారదర్శక పాలన ఇవన్నీ ఎక్కడున్నాయి? ఉద్యమంలో పాల్గొన్న వారికి గుర్తింపు లేదు, గౌరవం లేదు. ఉద్యమానికి చైతన్యం అందించిన పూర్వ విద్యార్థుల సంఘాలు, పల్లెల్లో పోరాడిన యువకులు ఎక్కడ ఉన్నారు?ఒక రాష్ట్రాన్ని సాధించడం ఒకదానైతే, ఆ రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించడం మరో అంశం. కానీ ఈ రెండింటి మధ్యవిరోధమే తెలంగాణరాష్ట్రంలో ఎదురైంది. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన నేతలే స్వార్థ రాజకీయాల్లో మునిగిపోయారు. పాలనలో ప్రజలకు తగిన భాగస్వామ్యం ఇవ్వడం లేకపోవడం, స్థానిక అభివృద్ధికి బదులుగా ప్రాజెక్టుల పేరుతో కొందరిని క్రమంగా లాభపెట్టడం, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అంశాలుగా మారాయి. ఇక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై జరిగిన పోరాటం స్వాతంత్ర సమరాన్ని తలపించే విధంగా జరిగింది. వేలాదిమంది యువకులు జైళ్లలో నరకయాతన అనుభవించారు, చాలామంది ప్రాణాలు కోల్పోయారు. "నీళ్లకు, నిధులకు, నియామకాలకూ" అనేదే ఉద్యమ నినాదంగా మారింది. ఈ త్యాగాలు, రక్తబోళ్లు తెలంగాణ ప్రజలకు స్వయం పాలన తీసుకురావడానికే గానీ, కొంతమంది రాజకీయ నాయకుల అధిపత్యాన్ని స్థాపించేందుకు కాదు. కానీ, తెలంగాణ వచ్చిన 10–12 ఏళ్లలో చూస్తే, ఈ త్యాగాల ప్రయోజనం ఎవరికోసం అన్నదానిపై అనేక ప్రశ్నలు వెలువడుతున్నాయి.తెలంగాణ ఉద్యమంలో భాగంగా ప్రజలు కోరినది తాము ఏం కోరుతామో, ఎలాంటి పాలన కావాలో తామే నిర్ణయించుకునే హక్కు. ముఖ్యంగా, తెలంగాణలోని వ్యవసాయదారులకు, గిరిజనులకు, దళితులకు, బీసీలకు, నిరుద్యోగ యువతకు జీవన నాణ్యత మెరుగవ్వాలన్నది ప్రధాన ఆశ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాటు, పాలనలో స్థానికుల ప్రాధాన్యత పెరిగి, వారు అధికార, ఆర్థిక, రాజకీయ అంశాల్లో తమకు న్యాయం జరగాలని ప్రజలు కోరారు.కానీ తెలంగాణ వచ్చిన తర్వాతి దశలో పాలన ఎటు పోయిందంటే, తిరిగి ఒక కుటుంబానికి లేదా కొన్ని వర్గాలకే పాలన పరిమితమైంది. స్వయం పాలన అనే మాట కేవలం నినాదంగా మిగిలిపోయింది. ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన విద్యార్థులు, నిరుద్యోగ యువకులు, బీసీలు, దళితులు, గిరిజనులు అధికారం నుంచి దూరంగా ఉంచబడ్డారు. స్థానిక సంస్థలు, పాలనలో ప్రజల పాల్పంచుకునే అవకాశాలు తగ్గిపోయాయి. రాష్ట్రవిభజన ముందు అనేకమంది "సీమాంధ్ర అధికారం వల్ల తెలంగాణ అభివృద్ధి లేదు" అన్నారు. కానీ రాష్ట్ర ఏర్పాటైన తర్వాత అదే విధానాలు, అదే విధమైన పాలనా పద్ధతులు కొనసాగాయి. జిల్లాల విభజన, సంస్థల ప్రాధాన్యత, నిధుల పంపిణీ, ఉద్యోగ నియామకాల్లోను అసమానతలు కొనసాగుతున్నాయి.

పట్టణాభివృద్ధిలోనూ, గ్రామీణ తెలంగాణ ను పట్టించుకోకపోవడంలోనూ అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఉద్యమ సమయంలో ముందుండి పోరాడిన విద్యార్థులు, ఉద్యమకారులు ఇప్పుడు పక్కకు నెట్టబడ్డారు. ఉద్యోగాలు లేక నిరాశగా ఉన్నారు. ఉద్యమ సమయంలో 'తెలంగాణ వేదిక'లపై గళమెత్తిన నాయకులు, ఇప్పుడు గాలిసుద్దుల్లా మారిపోయారు. ఉద్యమం వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఆదరణ కరువైంది.

### అసలు తెలంగాణను సాధించడానికి జీవితాలను అంకితమిచ్చిన వారి స్థానం ఏమిటి?

స్వయంపాలన అంటే కేవలం భౌగోళిక విభజన కాదు. ప్రతి మండలంలో, ప్రతి పల్లెలో ప్రజలు పాలనలో భాగస్వామ్యం కావాలి. వారే తమ సమస్యలను, అవసరాలను గుర్తించి పరిష్కారాలు వెతకాలి. కానీ నేడు చూస్తే, అధికారంలో ఉన్న నేతలే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా పాలన సాగుతోంది.

తెలంగాణ ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిన బీసీలు, ఎస్సీలు, ఎస్సీలు మైనార్టీలు, స్వయం పాలనలో కూడా భాగస్వామ్యం కలిగి ఉండాలి. కానీ వీరికి నామమాత్రపు పదవులు తప్ప, నిర్ణాయక స్థాయిలో అధికారం లేదు. వారి సమాజానికి దక్కాల్సిన నిధులు పూర్తిగా విడుదల కావడం లేదు. బీసీ కార్పొరేషన్లకు సరైన బడ్జెట్ కేటాయించని పరిస్థితి చూస్తే, ఇది నిజమైన ప్రజాపాలన కాదని స్పష్టమవుతోంది.

తెలంగాణ ఉద్యమం లక్ష్యం ప్రజల సంక్షేమంగా ఉండగా, అది ఓ వ్యక్తిగత కుటుంబ పాలనకి మారిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యమంలో పాల్గొన్న వారు సరైన గుర్తింపు పొందకుండా, కుటుంబపరంగా వారసత్వ రాజకీయం పెరిగిపోవడం వల్ల తెలంగాణ త్యాగాల సారాన్ని తక్కువ చేసి చూపుతోంది. ఉద్యమాన్ని నమ్మిన ప్రజల్లో విరక్తి కలుగుతోంది. ప్రజల ఆకాంక్షల్ని ప్రతిబింబించే, హక్కుల సాధనకు బలమైన రాజకీయ ప్రత్యామ్నాయాలు అవసరం. త్యాగాల వెల విలువను గుర్తించే నాయకత్వం కావాలి. తెలంగాణ సాధనలో నిజంగా పోరాడినవారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఉద్యమ విలువలు తప్పిపోయినప్పుడు, వాటిని తిరిగి సమకూర్చే ప్రయత్నం ప్రజల నుంచే రావాలి.తెలంగాణ త్యాగాలు ఒకరికి అధికారం ఇచ్చేందుకు కాదు. లక్షలాది మంది ప్రజలు పోరాడింది తమ భవిష్యత్తు మెరుగవ్వాలని, తాము పాలనలో భాగస్వాములవ్వాలని. కానీ ఈ త్యాగాలు కొంతమంది అధికారం కోసం జరిగినట్లు మలచుకోవడం దారుణం. ఈ త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల పాలనకు తిరిగి దారిచూపే ఉద్యమం అవసరం. ప్రజలే నిర్ణయం తీసుకునే రోజునే నిజమైన స్వయంపాలన సాధ్యమవుతుంది.

### దశాబ్ద పాలనలో తెలంగాణకు ఒరిగిందేంది..?

ప్రత్యేక రాష్ట్రంగా 2014లో ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రజల ఆకాంక్షలకు తగిన పాలన జరగనుందన్న ఆశలు ఊపిరి పీల్చుకున్నాయి. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన సమాజంలోని అన్ని వర్గాలు – రైతులు, కార్మికులు, యువత, మహిళలు, బహుజనులు – ఒక విశ్వాసంతో కొత్త పాలనను ఆశించారు. అయితే, 10 ఏళ్ల పాలన అనంతరం పరిగణిస్తే, ఇది ప్రజల పాలనా లేక కుటుంబ పాలనా? అనే ప్రశ్న కలగడం సహజం.తెలంగాణను పాలించిన ప్రభుత్వాన్ని 'కుటుంబ పాలన'గా విమర్శించడం తరచూ వినిపించిన మాట. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావ్ తన కుటుంబంలోని వ్యక్తులను కీలక పదవుల్లో నియమించడం, విధానాలు, నిర్ణయాలు వారి చుట్టూ తిరగడం, ప్రజా ప్రతినిధులను మొహమాటానికి తీసుకొచ్చినట్టుగా ఉండడం ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించిన అంశాలుగా భావించవచ్చు. కేటీఆర్, కవిత వంటి వారిని పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడం వలన ఇతర సామాన్య వర్గాలకు అవకాశాలు తగ్గినట్లు బహుళ వర్గాలుభావించాయి.బహుజనులు అంటే, పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు , మైనార్టీ %–% వీరికి శాసనసభ, రాజ్యసభ, కేబినెట్, ముఖ్యమైన చైర్మన్ పదవుల్లో ఎంతమేరకు అవకాశం కల్పించబడింది అనే ప్రశ్న ప్రజల మధ్య ఉంది. ముఖ్యమంత్రి, గవర్నర్ స్థాయిలో బహుజనులందరినీ పక్కన పెట్టి కొన్ని గోత్రాల, కులాల ఆధిపత్యం కొనసాగడం నిరాశకు గురి చేసింది.రైతుల కోసం 'రైతు బంధు', 'రైతు భీమా' లాంటి పథకాలు ప్రారంభించినప్పటికీ, వాటి అమలు విధానం ముప్పైనదిగా ఉండటం వల్ల నిజమైన లబ్ధిదారులు అందుబాటులోకి రాలేకపోయారు. రుణమాఫీ విషయాల్లో కూడా స్పష్టత లేకపోవడం వల్ల లక్షలాది రైతుల బతుకులు సమస్యల్లో మగ్గిపోయాయి.తెలంగాణ యువత ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో పోరాటం చేసింది. ఉద్యోగాలు వస్తాయని ఆశించారు. కానీ, ఉద్యోగ నోటిఫికేషన్లు తక్కువగా రావడం, వచ్చినవీ న్యాయంగా నడవకపోవడం, పేపర్ లీకులు వంటి అవినీతి వ్యవస్థ యువత ఆశలను ఛిన్నాభిన్నం చేసింది.బీసీ వర్గాలకు అనుగుణంగా రిజర్వేషన్లలో పెరుగుదల జరగాల్సింది. కానీ, 10 ఏళ్ల పాలనలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగిందా? అసెంబ్లీలో ఎంతమంది బీసీ ఎమ్మెల్యేలు ఉన్నారు? మంత్రివర్గంలో వారు ఉన్న ప్రాతినిధ్యం ఏమిటి? ఈ ప్రశ్నలకు సరైన సమాధానాలు దొరకడం లేదు. మైనారిటీలకు హామీలు, దళితుల కోసం 'దళిత బంధు' చెప్పినా, లక్షల మంది దళితులకు అది అందకపోవడం సమాజంలో అసంతృప్తిని పెంచింది.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ప్రజల ఆకర్షణకు దోహదపడినా, వాటిని బహుజన వర్గాలపై ఒత్తిడిగా, ఓటు బ్యాంక్ రాజకీయంగా వినియోగించినట్లు విమర్శలు వచ్చాయి.

అంతేకాకుండా, వీటిలో అవినీతి, దలాళీల ముద్ర కూడా కనిపించింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు దళితుని సీఎం చేస్తామని చేసిన హామీ నిలుపుకోకపోవడమే కాకుండా, ఆ తర్వాత పదే పదే దళితులు మోసపోయినట్లు అనిపించే విధంగా వ్యవహరించారు. ఇది రాజకీయ మోసం మాత్రమే కాకుండా సామాజిక నమ్మకాన్ని దెబ్బతీసిన చర్యగా అభివృద్ధి చెందింది. ఇతిహాసాత్మక ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర పాలనలో ప్రజలు కోరుకున్న సమానత్వం, న్యాయం, సమగ్ర అభివృద్ధి వాస్తవంగా జరగలేదనే అభిప్రాయం బలపడుతోంది. పాలన కుటుంబ కేంద్రితంగా మారడం వల్ల బహుజన వర్గాలు, సామాన్య ప్రజలు నష్టపోయిన వాస్తవాన్ని విస్మరించలేం. కావున, ప్రజాస్వామ్యంలో ప్రజలే తుది నిర్ణయం తీసుకునే స్థాయికి చేరుకోవాలి. నూతన నాయకత్వం, సామూహిక భావజాలం బలపడితేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరగలవు.

### 16 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు చేసిన నష్టం పూడ్చగలదా?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తి కావస్తోంది. ఈ కాలంలో ప్రజల్లో ముఖ్యంగా ఓ ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది – గత పాలకులైన బీఆర్ఎస్ పార్టీ చేసిన నష్టాన్ని కాంగ్రెస్ పూడ్చగలదా? అంటే, కేవలం నష్టాన్ని గుర్తించడం మాత్రమే కాదు, దాన్ని సరిదిద్దడం, భవిష్యత్‌కు దారి వేయడం కూడా అన్నమాట. ఈ అంశాన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక కోణాల్లో పరిశీలించాల్సిన అవసరం ఉంది.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంది. ప్రజాధనం దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు, అసమాన అభివృద్ధి, బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి తక్కువ ప్రాధాన్యం, మహిళా భద్రతలపై నిర్లక్ష్యం వంటి అనేక అంశాలపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా, ధనిక కార్పొరేట్ మిత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, సామాన్య రైతును నిర్లక్ష్యం చేయడం, ఉద్యోగాల భర్తీపై మోసగించడంలాంటి అంశాలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించాయి.2023 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, మళ్లీ 'ఇంద్రమ్మ రాజ్యం' స్థాపన అనే నినాదంతో ముందుకు సాగింది. గృహలక్ష్మి, చేతన పథకాలు, రైతు బంధు స్థానంలో రైతు భరోసా, విద్యార్థులకు వసతి భత్యం, ఋణ మాఫీ లాంటి వాగ్దానాలతో ప్రజల్లో ఒక మోస్తరు నమ్మకం కలిగించగలిగింది. ముఖ్యంగా, దళితులకు 3 లక్షల గృహాల కల్పన, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ వంటివి ప్రజాస్వామ్య ఆచరణ వైపు అడుగులు అనిపించేవి.కానీ, గత పాలనల వల్ల వచ్చిన ఆర్థిక భారాన్ని అధిగమించాల్సిన అవసరం కాంగ్రెస్‌కు ఉన్నది. ఖజానా ఖాళీగా ఉండటం, కేంద్రం నుండి సహకారం లేకపోవడం, అప్పుల భారం అధికంగా ఉండటం వంటి సమస్యలు పథకాల అమలుకు అడ్డుకట్టవుతున్నాయి. ఎన్నికల హామీల అమలులో తడబడటంతో విమర్శలు వస్తున్నాయి. ఋణమాఫీ, గృహ నిర్మాణాల పంపిణీ, ఉద్యోగ భర్తీ వంటి అంశాలు ఇంకా తాత్కాలికంగా ఆగిపోవడం ప్రజల్లో నిరాశకు దారితీస్తోంది.పదేళ్లలో ఏర్పడిన అన్యాయాలను 16 నెలల్లో పూర్తిగా తొలగించడం సాధ్యం కాదు. కానీ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పాలన సాగితే కొన్ని నష్టాలను తగ్గించడం సాధ్యమే. ఉదాహరణకు – నియమాల ప్రకారం ఉద్యోగ నియామకాలు, లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ ఒత్తిళ్లు లేకుండా వ్యవహరించడం, వీటితోపాటు, ప్రభుత్వ సంస్థల్లో భద్రత, నాణ్యత, సామర్థ్యం పెంచితే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. తెలంగాణ ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వడమే కాదు, గత పాలనపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. అందుకే కాంగ్రెస్ పై ప్రజల అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మార్పు కోసం ఓటేశారు కాబట్టి, ఆ మార్పు కనబడాలన్నది వారి ప్రధాన డిమాండ్. దానికి తగినదే – ప్రభుత్వ శాఖల్లో అవినీతి నిర్మూలన, స్థానిక నాయకులకు బాధ్యత వహింపజేయడం, పబ్లిక్ అకౌంటబిలిటీ అమలు చేయడం,ఈ ప్రభుత్వం ఉద్యమ లక్ష్యాలను నెరవేర్చగలదా?కాంగ్రెస్ పార్టీ 2023లో అధికారంలోకి వచ్చాక కొన్ని జనహిత నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా 6 గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టింది. రైతులకు సాయం, గృహ నిర్మాణాలు, విద్యార్థులకు వసతులు వంటి రంగాల్లో చర్యలు మొదలయ్యాయి. అయితే ఇవి పూర్తిస్థాయిలో అమలవుతాయా? నాణ్యతతో సాగుతాయా? అన్నది ఇంకా గమనించాల్సిన విషయం.అదే సమయంలో స్థానిక సంస్థలు – గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలు వంటి సంస్థల్లో పరిస్థితి చాలా కీలకంగా మారింది. ప్రజలకు అత్యంత సమీపంగా ఉండే ఈ స్థానిక సంస్థలు బలహీనపడితే, ఏ ప్రభుత్వమూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోలేరు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లను రాజకీయ డబ్బా నాయకులకు జారీ చేయడం, ఎంపికల్లో నీతులేకపోవడం వంటి అంశాలు విమర్శలకు తావిచ్చాయి.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వ్యవస్థల పునర్నిర్మాణం చేస్తుందా? అధికార విభజనను సమర్థంగా అమలు చేస్తుందా? స్థానిక సంస్థలకు నిధులు, స్వయంప్రతిపత్తి కల్పించాలనే 73వ, 74వ రాజ్యాంగ సవరణల ఆత్మను గౌరవిస్తుందా? అన్నదే అసలైన పరీక్ష.ఇదే సమయంలో, ప్రభుత్వంలో ఉన్న నాయకుల ప్రవర్తన, నియామకాలలో పారదర్శకత, సామాజిక న్యాయం పాటించడంపై ప్రజలు కళ్ళు పెట్టారు. ఇకతెలంగాణ రాజకీయాల్లో తాజాగా మరోసారి బీసీల రిజర్వేషన్ల చర్చ వేడెక్కింది. కాంగ్రెస్ పార్టీ తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ ప్రకటించడంతో ఇది హాట్ టాపిక్‌గా మారింది. కానీ ప్రజల ప్రశ్న మాత్రం సరిగ్గా అదే ం ఇది నిజమా? సాధ్యమా? లేక మరో రాజకీయ నాటకమేనా?కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతీ నిర్ణయాన్ని ఓ ప్రచార పద్ధతిలో తీసుకుంటోంది. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎన్నికల గోలీగా వాడుతోంది. అసలు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే అది కేవలం రాష్ట్ర పరిధిలో సాధ్యపడే విషయం కాదు. ఇది రాజ్యాంగానికి విరుద్ధమవుతుంది. దీని అమలుకు కేంద్రం సహకారం, రాజ్యాంగ సవరణలు అవసరం. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అలాంటి రిజర్వేషన్ల ప్రతిపాదన తెస్తే, కేంద్రం దీనిపై స్పష్టంగా స్పందించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల పెంపు రాజ్యాంగ పరంగా ఉన్న పరిమితులను మించినదే. కేంద్రం దీనిపై మౌనంగా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వానికి ఊతమిచ్చినట్లే అవుతుంది.తెలంగాణలో బీజేపీ బలపడాలంటే బీసీలకు మద్దతుగా నిలబడే ప్రయత్నం చేయాల్సిందే. కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న 42% రిజర్వేషన్ల డ్రామాపై బీజేపీ మౌనంగా ఉండటం ఆ పార్టీ వైఖరిపై అనుమానాలు కలిగిస్తోంది. తమ హక్కుల కోసం పోరాడే బీసీ వర్గాలు, సంఘాలు, నేతలు ఇలా ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకొచ్చే పరిస్థితి మన రాష్ట్ర రాజకీయాల్లో నెలకొంది. 42 శాతం అనే అంకెతో ప్రజల్లో ఆశలు కలిగించి, తరువాత అమలు చేయలేని పరిస్థితిలో పక్కనబెట్టి, మళ్ళీ కొత్త మోసానికి రంగం సిద్ధం చేయడం అనైతికం. ఇది ఓటు కోసం ఆడే దారుణమైన నాటకం.ఈ తరహా ప్రకటనలతో ప్రజలు ఆకర్షితులు కాకుండా, ఆచరణలో ఎంతవరకు సాధ్యమో అనే కోణంలో విశ్లేషించాలి. రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలపై గట్టి ప్రశ్నలు వేయాలి. బీసీల ప్రయోజనాల పేరిట, వారిని మరోసారి మోసం చేయకూడదు. ఇది ప్రజాస్వామ్యానికి గౌరవనీయమైన అప్రతిష్ట.ఇకనైనా రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా యువత, మళ్ళీ ఉద్యమ మానసికతతో, ప్రశ్నించే ధైర్యంతో ముందుకు రావాలి. త్యాగాల గుర్తింపును, ప్రజల పాలనను మరల సాధించాలి. లేకపోతే తెలంగాణ సొంతమయ్యిందన్న భావన కేవలం అధికారిక నామమాత్రంగా మిగిలిపోతుంది.



మన్నారం నాగరాజు

(మొదటి పేజీ తరువాయి..)

## అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలు నాయక్ తదితరులు విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా తాము మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నామని పార్టీ అధినేత ఖర్గేకు వివరించారు. ఈ సందర్భంగా వారితో కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది. ఆ క్రమంలో తొలుత ప్రేమ సాగర్ రావు.. ఖర్గేతో సమావేశమయ్యారు. కేబినెట్‌లో ఆయనకు చోటు కల్పించలేమంటూ ప్రేమ సాగర్ రావుకు ఖర్గే స్పష్టం చేశారు. అయితే చీఫ్ విప్ హోదా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రేమ సాగర్ రావు అలిగి వెళ్లిపోయారు. దీంతో ఆయనను బుజ్జగించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు. మరోవైపు రెడ్ల సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం ఉండక పోవచ్చని పలువురు ఎమ్మెల్యేలకు ఖర్గే స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. దీంతో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్ రావులు అసంతృప్తిగా బయటకి వెళ్లిపోయారు. అలాగే మంత్రివర్గంలో సీనియర్లకు అవకాశం కల్పించాలని ఖర్గేను సుదర్శన్ రెడ్డి కోరారు. దీంతో ఆయనకు సైతం ఖర్గే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఇంకోవైపు బంజారాలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించమని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. కష్టపడితే అవకాశాలు ఉంటాయని బాలు నాయక్‌తో ఖర్గే తెలిపారు. ఇక తనకు ముందస్తు కార్యక్రమం కారణంగా.. ఈ సమావేశానికి రాలేక పోతున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ సీనియర్లకు తెలిపారు. అయితే తనకు ఫోన్ కాల్ రాలేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు.ఇక ఖర్గేతో భేటీ అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఖర్గే తమకు సమయం ఇచ్చి.. మాట్లాడారన్నారు. ఒక్కొక్కరిని విడివిడిగా మాట్లాడారని చెప్పారు. తాము చెప్పిన మాటలు ఖర్గే శ్రద్ధగా విన్నారని తెలిపారు. ఉమ్మడి 10 జిల్లాకు ఒక మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. ఇచ్చిన జిల్లాకే మంత్రులు ఇస్తే బాగోదని తాము సూచన చేశామన్నారు. రాష్ట్ర జనాభాలో 45 శాతం జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశామన్నారు. సగం స్టేట్‌కి ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని పరిస్థితిని ఖర్గేకు వివరించామన్నారు.

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

**హైదరాబాద్,జులై 3( వెలుతురు):**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## పైరసీపై కఠిన చర్యలు

**హైదరాబాద్,జులై 3( వెలుతురు):**

సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ÷-లనైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

**హైదరాబాద్,జులై 3( వెలుతురు):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు



పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేదంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైరదాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు. 'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళు లర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

## యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతే కారణం

**హైదరాబాద్,జులై 3( వెలుతురు):**

రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతలే కారణమని బిజెపి ఎంపి డికె అరుణ మండిపడ్డారు. కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో చెప్పాలని అన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహాలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు. రైతుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బస్తాకు రూ.2,236, డీఏపీ బస్తాకు రూ.2,422 సబ్సిడీ ఇస్తోంది. ఒక్క ఎకరా రైతుకు ఒక పంటకు రూ.9,31 6 విలువైన ఎరువుల సబ్సిడీ లభిస్తోందన్నారు. ఏడాదికి రెండు పంటలు పండిస్తే రూ.18,632. దీనికి తోడు పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 కలిపి మొత్తంగా రూ.24,632 మద్దతు కేంద్రం అందిస్తోందని వెల్లడించారు. ఇంతటి మద్దతు అందిస్తున్న కేంద్రంపై తప్పుగా ఆరోపణలు చేయ డం, రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు ఎరువుల కొరత అనేదే లేదు. రాష్ట్ర ప్రభుత్వం సప్లై చైన్‌లో వైఫ ల్యం, అవినీతి, చొరవలేని పాలన కారణంగా రైతులకి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మరోవైపు రూ.268కే ఇవ్వాల్సిన యూరి యాను అధిక ధరకు, రూ.1311కే ఇవ్వాల్సిన డీఏపీను అదనంగా ధర వసూలు చేస్తూ విక్రయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోచుకుం టోందన్నారు. స్థానిక ఎన్నికలు జరపలేకపోయిన కారణంగా ఆర్థిక సంఘం నిధులు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇచ్చిన ఎరువులను కూడా సమర్థంగా పంపిణీ చేయలేక రైతులను ఇబ్బందుల్లో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా గత 10 ఏళ్లలో రూ.12.5 లక్షల కోట్ల ఫెర్టిలైజర్ సబ్సిడీ ఖర్చు చేసిందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణలో మూతబడ్డ రామగుండం ఫెర్టిలైజర్ ప్లాంట్‌ను రూ.6,338 కోట్లతో పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించిందన్నారు. ఇవన్నీ మోదీ ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎంపి డికె అరుణ అన్నారు.


## వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం



పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం' అని సీఎం తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయి. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా మేం చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు కూడా వెళ్లాం. ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళు _న్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు.అనంతనాగ్ లోని పహల్గాం లో నున్‌వాల్ శిబిరం నుంచి 48 కిమీ రూటు నుంచి, సెంట్రల్ కశ్మీర్ లోని గండెర్‌బాల్ సోనామార్గ్ ఏరియా14 కిమీ బల్తాల్ రూటు నుంచి గురువారం తెల్లవారు జామున బయలుదేరారు. యాత్రికులు 'భంభం బోలే.. హరహరమహాదేవ్' నినాదాలతో ముందుకు సాగారు. ముందుగా భరించలేని వాతావరణంలో కష్టతరమైన మార్గం ఉన్నా వారి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది. యాత్రికులు తమకు కట్టుదిట్టమైన భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యాత్రికులతోపాటు కేంద్ర మంత్రి శోభ కరండ్లజే కూడా బల్తాల్ రూటులో బయలుదేరారు. బుధవారం జమ్ము లోని భగవతి నగర్ శిబిరం నుంచి మొదటి బ్యాచ్ 5892 మంది యాత్రికులు బయలుదేరారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. యాత్రికులు మధ్యాహ్నం కశ్మీర్ లోయకు చేరుకోగానే అధికారవర్గాలు, స్థానికులనుంచి వారికి ఘనమైన స్వాగతం లభించింది. గత ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడిలో 22 మంది తుపాకీ కాల్పులకు బలైపోయిన దుర్ఘటన దృష్టా భక్తులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉండేందుకు గట్టిభద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీస్, పారామిలిటరీ విభాగాల నుంచి వేలాది మంది భద్రత సిబ్బందిని నియమించారు.



# రాహుల్ జీని ప్రధాని చేయడమే నా లక్ష్యం

- రేవంతన్నను ఇంకో పదేండ్లు సీఎం చూడాలని అనుకుంటున్న
- నేను బీసీని... బీసీల కోసం కడదాకా కొట్లాడుతా
- బీసీ బిడ్డ పీసీసీ చీఫ్ మహేషన్నకు అండగా నిలుస్తా
- తన సేవలు పార్టీకి అవసరమని మీనాక్షమ్మ చెప్పారు
- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వ్యాఖ్యలు
- తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ భేటీ



**హైదరాబాద్ వెలుతురు జూలై 03:** భారత్ జోడో యాత్రతో దేశంలోని ప్రతి పేదవాడి సమస్యలు తెలుసుకుంటూ, ముందుకు కదులుతున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమని తన లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. తాను బీసీనని... బీసీల కోసం కడదాకా కొట్లాడుతా అంటూ ఆయన ప్రకటించారు. తన సతీమణి, రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో, కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై ఆమెకు కొండా దంపతులు సుదీర్ఘంగా వివరించారు. వారు చెప్పిన అంశాలు మీనాక్షి నటరాజన్ సావధానంగా విన్నట్టు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్ళగా... అన్ని అంశాలు పరిష్కరిస్తానని సానుకూలంగా మీనాక్షి చెప్పినట్టు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాను అణగారిన వర్గాల కోసం పని చేస్తానని... ఆ వర్గంలో తాను బలమైన నేతను అయిందున అందరూ తన దగ్గరికి వస్తారని చెప్పారు. పేదల సమస్యలు తీర్చుతున్నాను... కాబట్టే జనం తన దగ్గరికి వస్తారని చెప్పుకొచ్చారు. తనకి ప్రజాబలం ఉందని, పనిచేసే వారిపైనే రాళ్ళు వేస్తారని అన్నారు. నడిచే ఎద్దునే పొడుస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా, గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని మీనాక్షితో చెప్పానన్నారు. తమను పార్టీ ఉపయోగించుసుకోవాలని చెప్పినట్టు వెల్లడించారు. తన సేవలు పార్టీకి అవసరమని మీనాక్షి ఉద్ఘాటించినట్టు వివరించారు. కాంగ్రెస్ పార్టీని బతికించడమే తన ఉద్దేశ్యం అన్నారు. రేవంతన్నను ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటున్నట్టు చెప్పారు. బీసీ బిడ్డ అయిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు అండగా నిలుస్తానని వివరించారు.

# తెలంగాణ గవర్నరు, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , మిషన్ కర్మయోగి బృందం భేటీ

## రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల సామర్థత పెంపు ప్రక్రియను బలపరచడమే ముఖ్యోద్దేశం

**వెలుతురు 03 జూలై పిఐబి హైదరాబాద్:** తెలంగాణ గవర్నరు శ్రీ జిష్ణు దేవ్ వర్మతో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో పాటు కర్మయోగి భారత్‌కు చెందిన మిషన్ కర్మయోగి బృందం హైదరాబాద్‌లో బుధవారం (2025 జులై 2న) సమావేశమైంది. ఈ బృందానికి కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ డైరెక్టరు నవ్‌నీత్ కౌర్‌తో పాటు అదే కమిషన్‌లో పరిపాలన విభాగ సభ్యురాలుగా ఉన్న డాక్టర్ అల్కా మిట్టల్ నేతృత్వం వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం మిషన్ కర్మయోగి అమలవుతున్న తీరుతెన్నులను ఈ బృందం గవర్నరుకు వివరించింది. ఈ కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని గవర్నరు అన్నారు. రాష్ట్రంలో మార్పు దిశగా మిషన్ సాగిస్తున్న ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకుపోవాల్సిందిగా బృందాన్ని ఆయన ప్రోత్సహించారు. అంతకు ముందు, తెలంగాణలో ప్రభుత్వోద్యోగుల సామర్థ్యాలకు ఏయే విధాలుగా మరిన్ని మెరుగులు దిద్దవచ్చో ఒక మార్గసూచీని రూపొందించడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావుతో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో మిషన్ కర్మయోగి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా మిషన్ కర్మయోగి గురించిన సమగ్ర వివరాలను ఈ బృందం వివరించింది. డిజిటల్ మాధ్యమ శక్తియుక్తులను సద్వినియోగపరుచుకోవడం,



సామర్థ్యాలకు సాన పట్టుకొనే శిక్షణను పొందడం ద్వారా భవిష్యత్తులో ఎదురుకాగల వినూత్న అవసరాలకు అనుగుణంగా, పౌరుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ వారికి రకరకాల సేవలను అందించాలన్నదే తమ మిషన్ లక్ష్యమని బృందం స్పష్టం చేసింది. చర్చల్లో 'ఐగాట్ కర్మయోగి' వేదిక ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వేదిక అన్ని విభాగాల్లోనూ అధికారులకు 'ఎప్పుడైనా, ఎక్కడైనా' ప్రాతిపదికన జ్ఞానాన్ని సంపాదించుకొనేందుకు బాటవేస్తోంది. విభాగాల అధిపతులు తమకు ఎదురవుతున్న సవాళ్లను, తమకు ప్రత్యేక శిక్షణను అందించాల్సిన అవసరాన్నీ వివరించారు. ప్రతి ఒక్క విభాగానికీ దానికంటూ నిర్దేశించిన పరిపాలక ప్రాధాన్యాలకు అనుగుణంగా ఉండే, విషయాలను నేర్చుకొనే పద్ధతులను రూపొందించడానికి పెద్దపీట వేయాలని వారు కోరారు. వివిధ విభాగాలకు చెందిన ప్రభుత్వోద్యోగులను ఐగాట్ వేదికపైకి తేవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయమిది. ఈ నిర్ణయంతో తెలంగాణలో సామర్థ్యాల పెంపు దిశగా సాగుతున్న ప్రస్థానంలో ఒక ముఖ్యమైన ముందడుగును వేసినట్లయింది. గవర్నరు, చీఫ్ సెక్రటరీలతో పాటు తెలంగాణ పరిపాలక యంత్రాంగం అందించిన మద్దతుకు కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ హృదయపూర్వకంగా ప్రశంసలు తెలిపింది. మిషన్ కర్మయోగిలో భాగంగా జ్ఞానార్జన, అభివృద్ధి మార్గాల్లో పరిపాలనను బలోపేతం చేయాలన్న ఉమ్మడి నిబద్ధతకు ఈ ప్రయత్నాలు అద్దం పట్టాయి.





మెదక్ ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. ఇటీవల కాలు శస్త్ర చికిత్స చేసుకుని హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రఘునందన్ రావు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన బండి సంజయ్, సంగప్ప

హైదరాబాద్ వెలుతురు జూలై 03:

## పిసిసి ప్రధాన కార్యదర్శులు మాదూ సత్యం గౌడ్, వట్టికూటి రామారావు గౌడ్ లను ఘనంగా సన్మానం చేసిన బీసీ సంఘాల గౌడ సంఘాల సమన్వ కమిటీ...



**హైదరాబాద్ వెలుతురు జూలై 03:** గురువారం రోజున బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాల్ రాజ్ గౌడ్, బీసీ సమాఖ్య అధ్యక్షుడు ఎస్ దుర్గయ్య గౌడ్, గౌడ సమన్వయ కమిటీ కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, గౌడ సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లి కట్టే విజయ్ కుమార్ గౌడ్, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు,అంబాల నారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బాలగోని వెంకటేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో చిక్కడ్ పల్లిలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియామకం అయిన సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసులు,బడుగు బలహీన వర్గాల కోసం, బీసీల అభివృద్ధి కోసం,పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున మా ప్రియ మిత్రులు యంగ్ డైనమిక్ లీడర్స్ వట్టి కూటి రామారావు గౌడ్,సత్యం గౌడ్ గారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ గారికి మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

**మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరోగ్య పరిస్థితిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా మాజీ సీఎంకు అత్యున్నత, మెరుగైన చికిత్స అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరిన కేంద్ర మంత్రి అమ్మవారి ఆశీర్వాదంతో కేసీఆర్ గారు త్వరగా కోలుకొని దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించిన బండి సంజయ్**

హైదరాబాద్ వెలుతురు జూలై 03:




# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు పక్కా ఇండ్లు

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

**వెలుతురు న్యూస్ , అచ్చంపేట/లింగాల జూన్ 3:**
నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలం అంబటిపల్లి గ్రామ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అచ్చంపేట శాసనసభ సభ్యులు డా.చిక్కుడు వంశీకృష్ణ రాష్ట్ర





కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు 4 దశల్లో 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని, 400-600 చదరపు అడుగులలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ మాట ఇచ్చిందో చేసి చూపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఆడవారిని కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కేవలం 18 నెలల్లో కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రజాసంక్షేమాలు. ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలు. 500 గ్యాస్ సబ్సిడీ.గృహజ్యోతి,200యూనిట్లు, ఉచిత విద్యుత్..రైతు భరోసా, రైతు భీమా రైతు ఋణమాఫీ సన్న వడ్లకు 500 బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు.53 వేలకు పైగా ఉద్యోగాల కల్పన. నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తూ లబ్ధి చేకూర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి పేదల కష్టసుఖాలు తెలిసినవారని వారికి అవసరమైన అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, వాళ్లకి కొట్టడం, తిట్టడం,బెదిరించడం తప్ప వాళ్ళ కంటికి అభివృద్ధి కనిపించలేదు అని విమర్శించారు.సొంతిల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కల.మరి పేదలకు సొంతిల్లు నిర్మించుకోవడం అనేది చాలా పెద్ద కల.పేదలకు,గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం 'ఇందిరమ్మ ఇళ్లు ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేదలైన, సొంత ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లేదా ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారు గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు విడుతలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో నాడు నేడు ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయమని కనుక ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెంచేటి శివ, మండల మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల మహిళా సంగం అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ మెంబర్ జనార్ధన్ రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, ధారారం మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీశైలం, సత్రం రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో నాలా కల్వర్టు పరిశీలన ...

### నాలా కల్వర్టు ఆక్రమణకు గురైంది. రక్షించడానికి తక్షణం చర్యలు చేపట్టాలి

**చౌటుప్పల్ వెలుతురు జూలై 03:**
చౌటుప్పల మున్సిపల్ పరిధిలోని వలిగొండ రోడ్డులో గల నాలా కల్వర్టు ను భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఇట్టి నాలాకి ఇరువైపులా నాలాను ఆక్రమిస్తూ ఇటీవల బోరు వేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బిజెపి ఆధ్వర్యంలో ఇక్కడి ప్రాంతాన్ని పరిశీలించారు. ఇట్టి స్థలంలో గతంలో అక్రమ నిర్మాణాలు చేయగా అప్పటి కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం తొలగించారని ఇప్పుడు మళ్లీ అదే స్థలంలో మళ్లీ



అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత వానాకాలంలో అధిక వర్షాలు కురిస్తే ఊర చెరువు లో నుండి వచ్చిన నీరు బయటకు వెళ్లకుండా బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ప్రమాద పరిస్థితులు వచ్చే అవకాశం ఉందన్నారు. తక్షణమే ఇట్టి అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయుట గురించి స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించామని తెలిపారు. చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ దగ్గర కొంతమంది కాంగ్రెస్ నాయకుల అండదండలతో టి గవర్నమెంట్ స్థలం కబ్జా చేసి బోరు వేశారని పేర్కొన్నారు. ఇట్టి స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా



రక్షించవలసిందిగా భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ దూడల భిక్షం గౌడ్, రమణ గోని శంకరయ్య, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, కాసుల వెంకటేశం, గోశిక పురుషోత్తం, వనం ధనంజయ, కడారి ఐలయ్య ఉష్కాగుల నాగరాజు పబ్బు వంశీ గుండబోయిన వేణు ఓరగంటి భానుప్రకాష్ కానుగు శేఖర్ ఇటుకల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నీ సన్మానించిన పీర మండల బిజెపి నాయకులు

### సంస్థాగతంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 03 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు ను గురువారం హైదరాబాదులో పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్ . నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు కలిసి పుష్పగుచ్ఛం శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నారాయణఖేడ్ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో సంస్థాగతంగా పార్టీ పరిషత్ కోసం కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని సూచించారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో పీట మండలం బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి.. భూషణం తదితరులు పాల్గొన్నారు..

## మెదక్ ఎంపీ రఘు నందన్ రావును పరామర్శించిన పీర మండల బిజెపి నాయకులు



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 03 :**
ఇటీవలే హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావును గురువారం పెద్ద శంకరంపేట మండలం బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి. భూషణం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలి

**- బి ఎం ఎస్ ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ ....**

**కరీంనగర్ వెలుతురు జూలై 03:**
మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలని బి.ఎం.ఎస్ ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ అన్నారు. భారతీయ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ మెడికల్ రిప్ ల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి , కేంద్ర మంత్రి కి వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. బి ఎం ఎస్ ఆర్ ఏ కేంద్ర కమిటీ సూచించిన డిమాండ్ లను సంపూర్ణంగా వినతి పత్రంలో వివరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి 8 గంటల కచ్చితమైన పని విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఫార్మా కంపెనీల ఆగడాలను అరికట్టే విధంగా చట్ట పరమైన నియమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు క్యాతం శ్రీనివాస్, మాదాసు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 03 :**
నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు 2025 సం"రం జనవరి లో నిర్వహించిన ఆర్ట్ లోయర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు. అందులో ఆసిఫ్, అనస్, సమీర్, విగ్నేశ్, నంద కిశోర్, చరణ్ వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు, ఆర్ట్ ఉపాధ్యాయులు పి.రమేష్ పాఠశాల సిబ్బంది అభినందించారు.

## 7వ చిన్న తరహా నీటి వనరుల గణనపై అధికారులకు శిక్షణ

- జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.పూర్ణచంద్రరావు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 03**



మంచిర్యాల జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మండల ప్రణాళిక, గణాంక అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.పూర్ణచంద్రరావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మండల ప్రణాళిక, గణాంక అధికారులకు ఏర్పాటు చేసిన నీటి వనరుల గణనపై శిక్షణ కార్యక్రమానికి భూగర్భ జలశాఖ, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా ఉద్యానవన-పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ 7వ చిన్న తరహా, 2వ నీటి వనరుల గణనపై మొబైల్ యాప్ ద్వారా గణన చేసే విధానంపై అధికారులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని నీటి వనరులను గ్రామాల వారిగా, వనరుల వారిగా గణన చేసేందుకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన ఉప గణాంక అధికారి ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి, డివిజనల్ ఉప గణాంక అధికారి, కార్యాలయ ఉప గణాంక అధికారి, మండల ప్రణాళిక, గణాంక అధికారులు పాల్గొన్నారు.

# పరివర్తనకు సాధికారత, మహిళా, శిశు అభివృద్ధిలో సాంకేతిక విప్లవానికి దశాబ్దం

## హక్కులు, సేవలు, భద్రత, అవకాశాలను పొందడం ద్వారానే సాధికారత.

### శ్రీమతి అన్నపూర్ణాదేవి, కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖా మంత్రి

హక్కులు, సేవలు, భద్రత, అవకాశాలను పొందడం ద్వారానే సాధికారత మొదలవ్వాలి. గడచిన దశాబ్దంగా సమ్మిళితమైన, డిజిటల్ సాధికారిత సాధించిన భారత్‌ను నిర్మించడంపై దృష్టి సారించిన మోదీ ప్రభుత్వం.. ఈ అవకాశాన్ని పునర్నిర్వచించి, ప్రజాస్వామ్యీకరించింది. ఈ మార్పులను అందిపుచ్చుకోవడంలో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ముందంజలో ఉంది. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్దేశించిన వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యానికి అనుగుణంగా.. వ్యవస్థీకృత పద్ధతిలో సాంకేతికతను ఈ శాఖ తన కార్యక్రమాల్లో భాగం చేసింది. తద్వారా సమాజంలో చిట్టచివరి వ్యక్తికి సైతం పారదర్శకంగా, సమర్థంగా ప్రయోజనాలు చేరేలా చూసుకొంటోంది. "సాధికారత సాధించిన మహిళలు, సాధికార భారత్" అని మనం తరచూ అంటూ ఉంటాం. హక్కులు, సేవలు, భద్రత, అవకాశాలను పొందడం ద్వారానే ఆ సాధికారత మొదలవ్వాలి. ప్రస్తుతం అవి డిజిటల్ రూపంలో పెరుగుతున్నాయి. ఒకప్పుడు ఆకాంక్షలుగా ఉన్నవి ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయి – ఈ విషయంలో డిజిటల్ ప్రజా మౌలికవసతులు, పని సమయంలో డేటాను నమోదు చేసే వ్యవస్థలు, ప్రతిస్పందించే పరిపాలనపై దృష్టి సారించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి. పోషణ, భద్రత, సాధికారతపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహారం, విద్య, చట్టపరమైన రక్షణ, హక్కులను మంత్రిత్వ శాఖ బలోపేతం చేసింది. తద్వారా మహిళలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన, భద్రమైన జీవితాలను అందించడమే కాకుండా.. అమృత కాలంలో విశ్వాసం నిండిన నాయకులుగా, మార్పులకు నాంది పలికే వారిగా మారుస్తోంది. "నేను సాంకేతికతను సాధికారత సాధనంగా, ఆశ–అవకాశం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే పరికరంగా చూస్తాను" అని ప్రధానమంత్రి అన్నారు. ఈ సూత్రమే మాన్యువల్‌గా చేపట్టే పనుల నుంచి రియల్ టైం డ్యాష్ బోర్డులకు, విడివిడిగా ఉన్న పథకాల నుంచి ఏకీకృత వేదికల వైపు మారేలా మార్గనిర్దేశం చేసింది. ఈ మార్పుల్లో ప్రధాన కార్యక్రమంగా సాక్షం అంగన్వాడీ నిలుస్తుంది. దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా అంగన్వాడీ కేంద్రాలను ఆధునికీకరించి, సాధికారపరిచేందుకు ఈ పథకాన్ని రూపొందించారు. ఇది తర్వాతి తరం బాలల ప్రాథమిక సంరక్షణ, అభివృద్ధికి ప్రాతినిధ్యం వహిస్తుంది. స్మార్ట్ మౌలిక వసతులు, డిజిటల్ పరికరాలు, వినూత్న అభ్యసన పరికరాలతో ఈ కేంద్రాలను ఆధునికీకరించారు. తద్వారా పోషకాహారం, ఆరోగ్య రక్షణ, ప్రీ స్కూల్ విద్య సేవలను మరింత సమర్థంగా అందిస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న 14 లక్షల అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను పోషణ్ ట్రాకర్ ద్వారా ఏకీకృతం చేశారు. తద్వారా వాస్తవ సమయంలో డేటాను నమోదు చేయడం, పనితీరు పర్యవేక్షణ, సాక్ష్యం ఆధారిత విధాన కార్యక్రమాలు సాధ్యమయ్యాయి. స్మార్ట్ ఫోన్లు, సమగ్ర శిక్షణ ద్వారా అంగన్వాడీ వర్కర్లను సన్నద్ధం చేయడం ద్వారా సమాజంలో చివరి అంచు వరకూ నాణ్యమైన సేవలు అందేలా ఈ కార్యక్రమం భరోసా ఇస్తుంది. ఇది 2014కి ముందు పుస్తకాల్లో రికార్డులను నిర్వహించడం, సమాచారంలో లోపాలను అధిగమించే నిర్ణయాత్మకమైన చర్యగా నిలుస్తుంది. దశాబ్దం కిందట అసమగ్రమైన సమాచారం, ఆలస్యంగా వచ్చే స్పందన, రియల్ టైం ట్రాకింగ్ లేకపోవడంతో ఐసీడీఎస్ వ్యవస్థ నిర్వహణ భారంగా ఉండేది. ఈ పరిస్థితిని పోషణ్ ట్రాకర్ మార్చింది. ఇది పోషకాహార సేవల పంపిణీలో కచ్చితత్వం, సామర్థ్యం, జవాబుదారీతనాన్ని పెంపొందించింది. గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారులు, కిశోర బాలికలతో సహా 10.14 కోట్ల మందికి పైగా లబ్ధిదారులు ఈ వేదికలో నమోదు చేసుకున్నారు. ఎదుగుదల పర్యవేక్షణ, పోషకాహార సరఫరాలో వాస్తవ సమయంలో తాజా సమాచారాన్ని అందించడం ద్వారా సకాలంలో జోక్యం చేసుకోవడం, సాక్ష్యం–ఆధారిత విధానాలను రూపొందించేలా ఈ వేదిక సహకరిస్తుంది. "స్వాస్థ భారత్, సుపోషిత్ భారత్" అనే జాతీయ లక్ష్యాన్ని పోషణ్ ట్రాకర్ ముందుకు నడిపిస్తోంది. అలాగే పట్టణ, గ్రామాల మధ్య అంతరాన్ని తగ్గించే డిజిటల్ సాధికారత సాధించిన సమాజంగా అంగన్వాడీ కేంద్రాలను పునర్నిర్వచిస్తోంది. ప్రజా పాలనలో ప్రధానమంత్రి ఎక్సలెన్స్ పురస్కారం (2025)తో గుర్తింపు పొందిన ఈ ప్లాట్‌ఫాం 'పోషణ్ బీ పఢాయి బీ' కార్యక్రమానికి కూడా సహకారం అందిస్తోంది. ఇది పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించి అంగన్వాడీ వర్కర్లకు డిజిటల్ మాధ్యమంలో శిక్షణ కార్యక్రమాలను అందిస్తుంది. అలాగే వికసిత్ భారత్ అమృత కాలంలో సమగ్ర సంరక్షణను పెంపొందిస్తుంది. సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం (ఎస్ఎన్‌పీ)లో పారదర్శకతను బలోపేతం చేయడానికి, అక్రమాలను అరికట్టడానికి ముఖ గుర్తింపు విధానాన్ని ప్రారంభించారు. ఇది అర్హులైన లబ్ధిదారులు మాత్రమే పోషకాహార సాయాన్ని పొందేలా చూస్తుంది. అలాగే సరఫరా వ్యవస్థను సురక్షితంగా, నిర్దిష్టంగా, గౌరవప్రదంగా మారుస్తుంది. మహిళలకు



పోషకాహారంతో పాటుగా సాంకేతికత ఆధారంగా పనిచేసే వేదికల ద్వారా భద్రత, సహకారాన్ని మంత్రిత్వ శాఖ అందిస్తోంది. ఉద్యోగ స్థితితో సంబంధం లేకుండా.. సంఘటిత లేదా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నా, ప్రైవేట్ లేదా ప్రభుత్వం రంగంలో విధులు నిర్వహిస్తున్నా.. షీ–బాక్స్ పోర్టల్ ద్వారా ప్రతి మహిళకు పోష్ చట్టం కింద సింగిల్ విండో విధానంలో ఫిర్యాదు చేయడానికి అవకాశం ఇస్తుంది. అలాగే ఇంటర్ నెట్ వేదిక ద్వారా సమస్యను పరిష్కరించుకొనేందుకు, ట్రాకింగ్ చేసే వీలు కల్పిస్తుంది. ఆపదలోఉన్న మహిళలకు మిషన్ శక్తి డ్యాష్ బోర్డు, మొబైల్ యాప్ సమగ్ర సాయం అందిస్తాయి. వారిని దగ్గరలోని వన్ స్టాప్ సెంటర్‌కు అనుసంధానిస్తాయి. ఇప్పుడు ఇప్పుడు దాదాపుగా అన్ని జిల్లాల్లోనూ పనిచేస్తున్నాయి. ఈ కార్యక్రమాలు సాంకేతికతను సామర్థ్యం కోసం మాత్రమే కాకుండా, న్యాయం, గౌరవం, సాధికారత కోసం ఎలా ఉపయోగించుకోవచ్చో సోదాహరణంగా చూపిస్తున్నాయి. దశాబ్దం క్రితం ప్రసూతి ప్రయోజనాలను పర్యవేక్షించడం కష్టంగా ఉండేది. వాటిని అందించడంలో జాప్యం ఎదురయ్యేది. మాతృ సంక్షేమంలో మార్పులకు శ్రీకారం చుడుతూ ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై)ను మోదీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. పీఎంఎంవీవై నియమాలు–2022 ప్రకారం, గర్భిణులు తమ మొదటి బిడ్డకు రూ.5,000 లబ్ధిని పొందుతారు. అలాగే పుట్టిన రెండో బిడ్డ అమ్మాయి అయితే మిషన్ శక్తి కింద రూ.6,000 వరకు ఈ ప్రయోజనం పెరుగుతుంది. ఇది కుమార్తెలకు సానుకూల వాతావరణాన్ని అందిస్తుంది. ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి 4 కోట్ల మందికి పైగా మహిళా లబ్ధిదారులకు కాగిత రహిత ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) ద్వారా రూ.19,000 కోట్లను అందించారు. పూర్తిగా డిజిటల్ కార్యక్రమమైన పీఎంఎంవీవై – ఆధార్ ఆధారిత ప్రామాణీకరణ, మొబైల్ ఆధారిత రిజిస్ట్రేషన్, ఇంటి వద్దకే సాయం అందించే అంగన్వాడీ/ఆశా కార్యకర్తలు, రియల్ టైం డ్యాష్ బోర్డులను ఉపయోగించుకుంటుంది. పారదర్శకత, నమ్మకం, జవాబుదారీతనాన్ని ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, సిటిజన్ – ఫేసింగ్ పోర్టల్ అందిస్తాయి. అదేవిధంగా బేటీ బచావో, బేటీ పఢావో విషయంలో ప్రభుత్వం అంకితభావాన్ని బలోపేతం చేస్తాయి. ఈ లక్ష్యం ఆధారిత ప్రయత్నాలు స్పష్టమైన ఫలితాలను అందిస్తున్నాయి. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ (హెచ్ఎంఐఎస్) తాగా విడుదల చేసిన జనన సమయంలో లింగ నిష్పత్తి (ఎస్ఆర్‌బీ) పెరిగిందని నివేదిక తెలియజేస్తోంది. నికర సానుకూల మార్పు 12 పాయింట్లతో 918 (2014–15) నుంచి 930 (2023–24)కు పెరిగిందని వెల్లడైంది. ప్రసూతి మరణాల రేటు ప్రతి 1000 జననాలకు 130 (2014–16) నుంచి 97 (2018–20)కు తగ్గింది. ఈ గణాంకాలు గడచిన దశాబ్దంలో ప్రభుత్వం నిరంతరాయంగా చేపట్టిన ప్రయత్నాల సానుకూల ప్రభావాన్ని తెలియజేస్తున్నాయి. ప్రతి చిన్నారికి, పోషణ, రక్షణ, భద్రతాపూరితమైన వాతావరణం అవసరం. ఇటీవలి కాలంలో.. చిన్నారుల భద్రత, సంక్షేమంలో డిజిటల్ పరివర్తన కీలక పాత్ర పోషిస్తోంది. జువైనల్ జస్టిస్ చట్టం ప్రకారం కేరింగ్స్ పోర్టల్ (చైల్డ్ అడాప్షన్ రిసోర్స్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ సిస్టమ్) ద్వారా దత్తత తీసుకొనే వ్యవస్థను మంత్రిత్వ శాఖ బలోపేతం చేసింది. దత్తత ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభంగా, సమర్థంగా ఉండేలా ఈ డిజిటల్ ఇంటర్‌ఫేస్ నిర్ధారిస్తుంది. జేజే చట్టం ప్రకారం చిన్నారుల సంరక్షణ కేంద్రాలు, ఫోస్టర్ కేర్ ప్లేస్మెంట్స్, చట్టబద్ధమైన మద్దతు వ్యవస్థల పర్యవేక్షణను డిజిటైజేషన్ మెరుగుపరిచింది. బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన కేసులను జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) చురుగ్గా ట్రాకింగ్ చేస్తోంది. అదే సమయంలో చిన్నారుల సంక్షేమ వ్యవస్థల మధ్య సహకారం, సమన్వయాన్ని మిషన్ వాత్సల్య డ్యాష్ బోర్డు బలోపేతం చేస్తోంది. ఇది నవభారతం – ఇక్కడ పాలన సాంకేతికతను అందిపుచ్చుకుంటుంది. విధానాలు లక్ష్యాలను సాధిస్తాయి. గడచిన దశాబ్దంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చురుకైన నాయకత్వంలో మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ మంత్రిత్వ శాఖ డిజిటల్ మార్పులకు అనుగుణంగా ఉండటమే కాకుండా.. వాటిని అనుసరించడంలో ముందంజలో ఉంది. అభివృద్ధి దిశగా మనం ముందుకు సాగుతున్న ఈ అమృత కాలంలో ప్రతి మహిళ, ప్రతి చిన్నారి దేశ నిర్మాణంలో భాగం పంచుకొనేలా మంత్రిత్వ శాఖ ముందుండి వారిని నడిపిస్తుంది. సాంకేతికత, పారదర్శకత, లక్ష్య ఆధారిత చర్యల ద్వారా సాధికారత సాధించడం అనేది ఓ నినాదంగా పరిమితం కాకుండా.. దేశంలోని ప్రతి పౌరునికీ వాస్తవికంగా ఉండే భవిష్యత్తును మనం నిర్మిస్తున్నాం.

## సెప్టెంబర్ 30వ తేదీ వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేత

### కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు, అటవీ సంరక్షణాధికారి ఎస్.శాంతారామ్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 03**

జాతీయ పులుల సంరక్షణ సంస్థ మార్గదర్శకాల ప్రకారం వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంతో పాటు పులుల సంరక్షణ దిశగా సెప్టెంబర్ 30వ తేదీ వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేయడం జరుగుతుందని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు, అటవీ సంరక్షణాధికారి ఎస్.శాంతారామ్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో పులుల ఆవాసాలు, పర్యావరణ వ్యవస్థ, భద్రతా సమస్యలు, పునరుత్పత్తి, వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో ఏర్పడే ఇబ్బందులు, వరద ప్రభావం కారణంగా పర్యాటకులు, అటవీ సిబ్బందికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పులులు సహా అనేక వన్యప్రాణుల జాతుల సంతానోత్పత్తికి వర్షాకాలం ముఖ్యమైనదని, కోర్ జోన్ మూసివేత కారణంగా వన్యప్రాణులు పునరుత్పత్తికి, పిల్లలను పోషించుకోవడానికి వీలు ఉ ంటుందని తెలిపారు. ఇదే సమయంలో దెబ్బతిన్న మౌళిక సదుపాయాలను మరమ్మత్తు చేయడానికి, రాబోయే పర్యాటక కాలానికి సిద్ధం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుండి తిరిగి ప్రారంభించడం జరుగుతుందని, వన్యప్రాణుల ప్రేమికులు, పర్యాటకులు వన్యప్రాణుల సంరక్షణ కొరకు చేపట్టిన మూసివేతకు సహకరించాలని తెలిపారు.

## రామన్నపేటలో నూతన కోర్టు భవనాలకు నిధులు మంజూరు చేసినందుకు కృత్ఞతలు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 03**

మండల కేంద్రంలో నూతనంగా నాలుగు కోర్టుల భవన నిర్మాణ సముదాలకు 29 కోట్ల రూపాయలు దీనితో, పాటు అధికారుల నివాస సముదాయం నిర్మాణానికి ఐదున్నర కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం రోడ్డులో గల సభన్ బోర్డు వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన కోర్టు భవనాలకు నిధులు మంజూరుకు అహర్నిశలు కృషిచేసిన హైకోర్టు జడ్జిలకు, దీనికోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా రామన్నపేట బార్ అసోసియేషన్ తరపున బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఏ.మజీద్, మరియు కార్యవర్గ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేయాలి

### - కట్ట లింగస్వామి.



**మునుగోడు, జూలై 3 (వెలుతురు):** నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై నేడు జరగబోయే సెక్రటేరియట్ ముట్టడిని నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మిర్యాల భరత్,మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్,కృష్ణ, ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు జారీ చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 03**







మంచిర్యాల జిల్లాలోని రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల లబ్ధిదారులకు రేషన్ కార్డులను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులైన లబ్దిదారులకు మాత్రమే రేషన్కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, లబ్దిదారులు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నివాసాలకు అందుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటికి శు ద్ధమైన త్రాగునీరు అందించాలని, వాటర్ ట్యాంక్లు, మోటార్లు, పైప్లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పున:రుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ సదానందం, మండల పంచాయతీ అధికారి సతీష్రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 03**

విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం, అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శివ్వారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, లబ్దిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.ఎం.ఎస్. ఫార్మర్ సర్వీస్ సెంటర్ను సందర్శించి ఎరువులు, విత్తనాల స్టాకు నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్రంలో ఉన్న స్టాకు నిల్వలు, ధరల వివరాలను ప్రదర్శించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, రైతులు కొనుగోలు చేసి వాటికి సంబంధించి రశీదు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అనంతరం గంగిపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్



ప్రాజెక్టులో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు కార్డులు జారీ చేయాలని చేశారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం




**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 03**

జులై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సార్వత్రిక సమ్మెలో సమస్త కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సిఐటియు మండల కమిటీ సమావేశం గొరిగే సోములు అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా ఉద్యమించి కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వాన్ని కదిలించాలని, అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న గత కార్మిక చట్టాలను కాలరాస్తూ నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కుల్ని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందనిఅన్నారు.ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని,కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బందెల భిక్షం, నకిరేకంటి రాము,వంగాల మారయ్య, గాద ఎల్లయ్య, పాలం అంజయ్య, తుర్కపల్లి నరేష్, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మాయమైన రోడ్లలో వరి నాట్లతో సిపిఎం నిరసన.

**దుబ్బాక గ్రామంలో ప్రమాదకరంగా మారిన గుంతలను వెంటనే పూడ్చి నూతన రోడ్డు వేయాలి.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 03**

దుబ్బాక గ్రామంలో గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రామన్నపేట ,అమ్మనబోలు ప్రధాన రోడ్డును నూతనంగా నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ డిమాండ్ చేశారు.దుబ్బాక గ్రామ సిపిఎం ఆధ్వర్యంలో చెరువును తలపిస్తున్న రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలపడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట- అమ్మనబోలు రోడ్డు వర్షాలకు గుంతల మయంగా మారి ప్రమాదాలు కు కారణమవుతుందని అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని వర్షం వస్తే రోడ్లు మొత్తం చెరువుమయంగా మారి ప్రజలు ఇబ్బందిగా మారుతున్నారని వెంటనే అధికారులు నూతన రోడ్డు వేసి దుబ్బాకలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన తక్షణ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలను సమీకరించి రామన్నపేట ఆర్%డ%బి కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గట్టు నరసింహ, పైళ్ళ పాపయ్య,డివైఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్, గుండాల అనిల్, పుట్టల ఉదయ్ కుమార్,గాదె రాజకుమార్,గట్టు సుందర్, పైళ్ల లింగస్వామి,గుండాల అక్షిత,గట్టు రమణ,గుండాల సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం పాల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన సిల్వేరు వెంకటయ్య.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 03**



సిరిపురం పాల ఉత్పత్తిదారుల సంఘంలో జరిగిన ఎన్నికల్లో, సిపిఎం అభ్యర్థి సిల్వేరు వెంకటయ్య నూతన ఛైర్మన్ గా ఎన్నిక కావడం జరిగింది . ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పాల రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంఘాన్ని లాభాల బాటలో పయనించేలా మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన వెంకటయ్యకు సిపిఎం నాయకులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ పాల సంఘం చైర్మన్ లు తదితర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**మునుగోడు, జూలై 3 (వెలుతురు):**

మండల కేంద్రానికి చెందిన మునుగోటి సత్తెమ్మ గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్,మునుగోటి సాయి, అంతయ్య, లింగస్వామి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ ల సమస్యలను తీర్చుదాం...!

ప్రభుత్వ అభ్యున్నతి చాటుదాం..!

పథకాలను ప్రజలకు చేర్చేది జర్నలిజం..!

ప్రజల్లో ముఖ్య మంత్రి పరువు నిలిపేది జర్నలిజం...!

పార్టీపై ప్రజల అభిమానాన్ని చుర గొల్పేది జర్నలిజం..!

అధికారుల పనితీరును ప్రభుత్వం దృష్టి కి తెచ్చేది జర్నలిజం...!

అటువంటి జర్నలిజం నీడ కోసం...!

పిల్లల భవిష్యత్ కోసం...!

మూడు పూటల ముద్దకోసం... ప్రభుత్వం దగ్గర చేయి చాచాలా..!?

జడ్ పిటిసి నుండి ముఖ్యమంత్రిని చేసింది జర్నలిజం...!

మీకృషిని పట్టుదలను ప్రజల్లోకి చేర్చింది జర్నలిజం..!

అది మరవకు మిత్రమా...! మా అవసరాలు తీర్చుమా..!



ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా

**డాక్టర్ మురహరి బుద్దారం**

**9441739988**




**మహబూబ్నగర్ జిల్లా వెలుతురు జులై 03:**

జర్నలిజం లేనిది ఏ అంశం జగమెరుగలేదు..! ఆనాటి పరిస్థితి అలా ఉంటే ఈ నాడు జగమంతా జర్నలిజమే అనే స్థాయిలో పార్టీలు సైతం సోషల్ మీడియా అనే ఒక విభాగం ఏర్పాటు చేశాయంటే అర్థం చేసుకోవచ్చు. జర్నలిజం పవర్ ఏమిటో..! అటువంటి జర్నలిస్ట్ నేడు నీడ కోసం.. అదికూడా కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రయత్నం చేయటం.. అనుకోవటానికే అసహ్యంగా ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీని బొంద పెడతాం అన్నోళ్లను బొందపెట్టింది... జర్నలిజం. ఎందుకంటే కార్పొరేట్ ఛానెల్స్, పత్రికలు అమ్ముడు పోతే చిన్న పెద్ద తేడా లేకుండా అనేకమంది చిన్న పత్రికల, సోషల్ మీడియా జర్నలిస్ట్ లు ఎప్పటి కప్పుడు కాంగ్రెస్ పార్టీ పని విధానంపై చేసిన కృషి అంతా ఇంతాకాదు. అటువంటి జర్నలిస్ట్ గత ప్రభుత్వం మొండి చేయి చూపుతూ ఒంటె పెదవి నక్క ఆశించినట్టుగా పదేండ్లు పూట గడుపుకొని చివరి దశలో ఆశ చూపి అట్టర్ ప్లాప్ చేసి జర్నలిస్ట్ ల మధ్య చిచ్చు బెట్టి మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందామని ఆశిస్తే జర్నలిజం తన బ్రహ్మాస్త్రం వదిలితే కొట్టుమిట్టాడుకున్న పరిస్థితి ఆ పార్టీకి అనుభవం. అది దృష్టిలో ఉంచుకొని మన ప్రభుత్వం ఖచ్చితంగా జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్రూమ్ ఇండ్లు, హెల్త్ కార్డులు, రైల్వే పసుల రాయితీలు, వృద్ధ జర్నలిస్ట్ లకు పెన్షన్స్, పిల్లల చదువులకు అన్ని పాఠశాలలో రాయితీలు, అన్ని ఆసుపత్రుల్లో వైద్యం వంటివి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో అందజేయాలని అన్నారు. ఎద్దు ఏడ్చిన సేద్యం.. అసహనం చూపిన జర్నలిజంతో పెట్టుకున్నోడు బాగుపడ్డ చరిత్ర లేదు. కావున జర్నలిస్ట్ ల సామాన్య అవసరాలను ఖచ్చితంగా మన ప్రభుత్వం తీర్చాలని గత 11రోజులుగా టిడబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను వెంటనే నిలిపివేసేలా సహకరించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మరియు జిల్లా మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి లను ఎమ్మెల్యేలను సహకారం చేయాలని నాన్ అక్రెడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గా కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా డాక్టర్ మురహరి బుద్దారం కోరడమైనది. ఈ కార్యక్రమం లో వాకిట అశోక్, గోపాల్, బండి విజయ్, నాజా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుద్దారం రవి కుమార్, రాఘవేంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు.




# నార్కెట్ పల్లి ఎమ్మార్వో ఆఫీస్ కి తాళం వేసిన విద్యార్థులు

- విద్యార్థులకు రావలసిన 7500 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలి.
- విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లిన ఎమ్మార్వో ఆఫీస్
- పల్లగొర్ల మోదీరాందేవ్

**నార్కట్పల్లి వెలుతురు న్యూస్ జులై 03**

నల్లగొండ జిల్లా నార్కట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి సొంతభవన్ నిర్మించాలి.నార్కెట్ పల్లి ఎమ్మార్వో ఆఫీస్ ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బి సి , మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం,చెల్లించాల్సినటువంటి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ ?7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. నార్కట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్,ఎడ్ల మహాలింగం.ఆధ్వర్యంలో నార్కట్పల్లి ఎమ్మార్వో ముట్టడించి ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చి గేట్లు దూసుకొని ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించారు. తనంతరం ఎమ్మార్వో కి వినతిపత్రం ఇచ్చారు నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి. నార్కట్పల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తలం కేటాయించి, సొంత భవనం



నిర్మించాలని, నార్కట్పల్లి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయాలని, చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి. సంక్షేమ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి. గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి ? లక్ష50 వేల కోట్లు ఉంటాయి. భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా, మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు. ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి. విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది. ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది. వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి. దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి. కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి. ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి. పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి. లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం. అని హెచ్చరించారు ఈ సమావేశంలో, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్,ఎడ్ల మహాలింగం, కావట్టి సత్యనారాయణ, మల్లేష్ శిరీష, రమాదేవి, వైష్ణవి, సుకుమార్, వారాహి, మనీషా, మానస తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సిని జ్ఞాన కరదీపిక




"తెలుగు సినిమాల జాబితా"అనే గ్రంథాన్ని తెచ్చిన రచయిత ఆకురాతి శేషాచలం ఒక బృహత్ సినిమాల గ్రంథం


ఇది సినిమాల చరిత్రకే ఒక అగ్రతాంబూలం అనవచ్చు ఈ ఉత్కృష్ట గ్రంథం "తెలుగు సినిమాల జాబితా " 1932 నుండి 2024 వరకు విడుదలైన 6302 సినిమాల వివరాలను సుమారు 92 సంవత్సరాలకు పైగా సినిమా జాబితాను పరామర్శించిన ఒక నిరుపమాన గ్రంథం.

విశిష్టమైన సినీ పరిశోధన చరిత్ర గ్రంథం పేజీ పేజీలో అద్భుతమైన ఇమేజీల నిస్సర్గ సౌందర్యాన్ని నాకు నేను ఆస్వాదిస్తున్నాను పాతికేళ్లకు పైగా నా రచన జీవితంలో పోగొట్టుకున్నవి పోగా సేకరించుకున్న వేలాది పుస్తకాలలో ఈ పుస్తకానికి కూడా ఉన్నత స్థానం ఇచ్చి భద్రపరుచుకోవాల్సిన గ్రంథం

ఈ గ్రంథాన్ని ఒక సారి తడిమి చూసిన వారెవరైనా సరే ..తేలిగ్గా తీసుకోవడం అసాధ్యం 92 ఏళ్లకు పైగా చూసిన సినిమాలు, మర్చిపోయినవన్నీ అవి తిరిగి గుర్తుచేసే పరిపూర్ణమైన తెలుగు సినిమాల జాబితా భారతీయ చిత్రరంగం సృష్టించిన కమనీయ చరిత్రను మహత్తరంగ మన కళ్ళ ముందు ఉంచిన పుస్తకం నాకు తెలిసి మరొకటి లేదు దాదాపు 370 పేజీలతో వందలాది సినీ ఇమేజ్ లతో తటిల్లున మెరుస్తూ.. మన ముందుకొచ్చిన తెలుగు సినిమా జాబితా పుస్తకం మన వద్ద లేకుంటే అదో చిన్న వెలితి మన లైబ్రరరీ అసంపూర్ణం, అసంతృప్తి దీని వేల వెయ్యి రూపాయలు ధర చూస్తే గుండెలు గుబేళ్ళు మనిపించవచ్చు కానీ.. తెలుగు సినిమా జాబితా ను మొత్తాన్ని ఒకచోట గుదిగుచ్చినట్లు మన ఇంటి ముందు మామిడి తోరణం వేలాడు తున్నట్టు అనేక జ్ఞాపకాలను తట్టి లేపే చేవ గలిగిన పుస్తకం

మనదైన సినిమాలను తొలి అడుగులు మలి అడుగులను ప్రామాణికంగా వివరించిన సమగ్ర చిత్రాల జాబితా గ్రంథం.ఒక కాఫీ టేబుల్ బుక్ లాగా మనం జీవితం చివరిదాకా దాచుకుని భద్రపరుచుకోవలసిన " సినీ జ్ఞాన కరదీపిక" పాతికేళ్ల నిరంతర పరిశోధన కృషిలో రచయిత జన్మ సార్థకం చేసిన మంచి పుస్తకం

నేను చేసినది సమీక్ష కాదు క్లుప్త పరిచయం యూనివర్సిటీలు ప్రభుత్వాలు చేయవలసిన పనిని ఆకురాతి శేషాచలం ఒంటి చేత్తో చేశారు ఇది మన సినీ చరిత్రకు ఆయన చేసిన గొప్ప బహుమానం ప్రతి సినిమా అభిమాని, సినీ ప్రేమికులు చదువాల్సిన, దాచుకోదగ్గ పుస్తక మిది సుమా..



**భూపతి వెంకటేశ్వర్లు**

**కవి, రచయిత**

**9490098343**

# ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా వాసులకు అండగా ఉంటాం

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ వెలుతురు జూలై 03:**
గురువారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి "ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా" వాసులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి గత నెల 24వ తేదీన ఉదయం హైడ్రా అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా ప్రహరీ గోడను కూల్చివేసిన తీరును ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం హెచ్ఎండీఏ అనుమతులతో నిర్మించిన ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా విల్లాలో 650 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా ప్రహరీ గోడను కూల్చివేయడం దారుణమని, త్వరలోనే ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా సమస్యపై అధికారులతో చర్చిస్తామని, ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా వాసులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు వి.నాగేశ్వర్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సునీల్ రెడ్డి, కాలనీ వాసులు ఎం.వంశీ, నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా కేసులో ఎసిబి విచారణ

## హాజరైన అరవింద్ కుమార్

**హైదరాబాద్,జూలై3 ( వెలుతురు):**
ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గురువారం ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు . ఫార్ములా ఈ కార్ రేస్




కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఇప్పటికే రెండుసార్లు ఏసీబీ అధికారులు విచారించారు. జూన్ 16న కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఈవో కంపెనీకి దాదాపు రూ.45 కోట్లు 71 లక్షల నగదును బదిలీ చేశారు. వాటికి సంబంధించే మూడోసారి అరవింద్ కుమార్‌ను విచారణకు పిలిచి ఏసీబీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రధానంగా క ఏబినేట్ అనుమతి లేకుండా నిధుల బదలాయింపుపై ప్రశ్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. రేస్ నుంచి ఫార్ములా-ఈ ఆపరేషన్స్ తప్పుకొన్న అనంతరమూ నిధులు ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందనే కోణంలో ఆరా తీసింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకపోవడం.. మంత్రివర్గం ఆమోదం పొందక పోవడం.. తదుపరి మూడేళ్లపాటు రేస్‌ల నిర్వహణకు రూ.600 కోట్ల మేర చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడాన్ని అంతర్గత విచారణలో ప్రభుత్వం తప్పుపట్టింది. ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకుండానే రూ.54.88 కోట్ల మేర చెల్లించడాన్ని తీవ్ర నేరంగా పరిగణించింది. దీనిపై ప్రస్తుతం ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాము నిధులు విడుదల చేసినట్లు అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్‌గా కొనసాగిన అర్వింద్‌కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలం ఇవ్వడంతోపాటు ఏసీబీ విచారణలోనూ అంగీకరించారు.

# దీనబంధుకాలనీలో స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలు..

- 8 మందిని కరిచిన కుక్కలు..
- బంధించిన జిహెచ్ఎంసి సిబ్బంది....





**కూకట్ పల్లి జూలై 3 వెలుతురు:**
కూకట్ పల్లిలోని దీనబంధు కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కాలనీలోని గల్లీల్లో ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను నోట కరచి గాయపరుస్తున్నాయి. గురువారం ఓ కుక్క మతిస్థిమితం కోల్పోయినట్టు ప్రవర్తించి వరుసగా ఎనిమిది మందిని కరవడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు కొందరిని కుక్కలు రక్తం వచ్చేలా కరవడంతో బస్తీవాసులు భయంతో బెంబేలెత్తిపోయారు. సమాచారం తెలుసుకున్న కాలనీ సొసైటీ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ హుటాహుటిన అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కుక్క కాటుకు గురైన పలువురిని ఆయన పరామర్శించారు. విషయాన్ని కూకట్ పల్లి సర్కిల్ ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ దీపాన్కర్ ను ఆయన ఫోన్ లో సంప్రదించి సమస్య తీవ్రతను డాక్టర్ కు వివరించారు. సిబ్బందిని పిలిపించి ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న శునకాలను బంధించారు. కుక్క కాటుకు గురైన వారు ఆందోళన చెందకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని డాక్టర్ దీపాన్కర్ సూచించారు. అనవసరమైన భయాందోళనలను విడిచిపెట్టి సరైన చికిత్స తీసుకోవడం వల్ల ప్రమాదం ఉండదని చెప్పారు. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడంతోపాటు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఎం.మహేందర్ నాయక్ కోరారు.

# తొలి ఏకాదశి రోజున లొద్ది మల్లయ్య క్షేత్ర సందర్శనకు ఆంక్షలు-ఇతర భక్తులు పర్యటకులు వెళ్లేందుకు అనుమతి లేదు

- జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ రెడ్డి

**వెలుతురు న్యూస్,అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 3:**
అమ్రాబాద్ పులుల రక్షిత అటవీ అవయారణ్యంలో ఎటు చూసినా దట్టమైన అడవి కమ్ముకొని ఉంటుంది ఎత్తైన కొండల నడుమ సెలయేర్లు జాలువారుతు ఉంటాయి లొద్ది మల్లయ్య గుండం వాగు నీటి జలపాతం కనువిందు చేస్తుంది. అడవి మధ్యలో లొద్ది మల్లయ్య క్షేత్రం ప్రత్యేక ఆకర్షణ ఇక్కడ తొలి ఏకాదశి సందర్భంగా లొద్ది మల్లయ్య కు ఆదివాసి చెంచు గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులు పర్యటకులు ప్రకృతి సవ్వడిని చూసేందుకు అధిక సంఖ్యలో బారులు తీరుతారు లొద్ది మల్లయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు అమ్రాబాద్, బల్మూరు అటవీ ప్రాంతం నుండి భక్తులు కాలినడకన వస్తుంటారు అమ్రాబాద్ టైగర్ రిజర్వు అటవీ ప్రాంతం ప్రస్తుతం పెద్ద పులుల సంఖ్య గణనీయంగా పెరగడంతో అటవీ శాఖ వారు ఇట్టి ఉత్సవాలకు కాంక్షలు విధించారు అడవిలోని జీవ జంతువుల సంతతి అభివృద్ధి కోసం మూడు నెలల పాటు ముందుగానే అడవిలో పర్యటక స్థలాల పర్యటనలు నిలిపివేశారు కానీ ఈ నెల 6న జరిగే తొలి ఏకాదశి కి ఒక్కరోజు మాత్రమే లొద్ది మల్లయ్య క్షేత్రానికి వెళ్లి పూజలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ లొద్ది మల్లయ్య పుణ్యక్షేత్రానికి ఇతరులు సందర్శించుటకు అనుమతి లేదని కేవలం



కొంతమంది చెంచు గిరిజనులు మాత్రమే తమ అటవీ శాఖ పరిధిలో సందర్శించే విధంగా ప్రణాళిక చేశామని వారి పర్యవేక్షణలోనే అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కానీ చెంచు గిరిజన మహిళా కనేమోని వెంకటమ్మ బాణాల గ్రామం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తొలి ఏకాదశి పర్వదినాన లొద్ది మల్లయ్య నక్షత్రంలో వెళ్లి పూజలు చేసుకోవడానికి కనీసం రెండు రోజులైనా అవకాశం ఇవ్వాలని ఆమె అన్నారు మండలం బాణాల గ్రామం మీదుగా జై భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు లొద్ది మల్లయ్య పుణ్య క్షేత్రానికి చేరుకునుటకు 914 మీటర్ల ఎత్తైన కొండ ఉంది అట్టి కొండ పైకి ఎక్కి వెళ్ళుటకు లొద్ది మల్లయ్య పుణ్యక్షేత్ర దేవాలయ కమిటీ వారు పూర్వం 1953 నుండే భక్తుల సౌకర్యార్థం 18 మెట్ల గల ఇనుప నిచ్చెను ఏర్పాటు చేశారు. ఇది దృష్టిలో ఉంచుకొని అటవీ శాఖ వారు కనీసం రెండు రోజులు లొద్దిమల్లయ్య స్వామి పూజలు చేసుకోవడానికి భక్తులకు అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆదిలాబాద్‌లోని మెజార్టీ వార్డులలో రోడ్లు, మురికి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 03:**



గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆదిలాబాద్ లోని మెజార్టీ వార్డులలో రోడ్లు, మురికి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, ఇదిలా ఉంటే మున్సిపల్ లో వీలినమైన వార్డుల పరిస్థితి మరింత ఘోరంగా ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుంది ఆశించిన ఏ మాత్రం జరగలేదని ఆరోపించారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని టైలర్స్ కాలనీ రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లారు. రోడ్లు గుంతలుగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్లు, వార్డుల అభివృద్ధి తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. వీరితో పాటు బిజెపి నాయకులు. లాలా మున్నా ఆకుల ప్రవీణ్ కృష్ణ యాదవ్ శరత్ సూర్య కిరణ్ శివ తదితరులు పాల్గొన్నారు.







https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# పులిని వేటాడే బెబ్బులి

## అదిరిపోయేలా హరిహరవీరమల్లు ట్రైలర్

పవన్ ఫాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది. నిర్మాత ఏఎం.రత్నం పెట్టిన బ్జడెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా.. పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే





# రామాయణం

## ఎప్పటికీ ఆదరణీయ కావ్యం

### బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల

యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై ఎన్నో రామాయణ కథలు సినిమాలుగా వచ్చి సూపర్ హిట్ గా నిలిచాయి. ఇంకా మరెన్నో సినిమాలు వస్తూనే ఉంటయి. అందుకే రామాయణం ఎపిక్. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా బాలీవుడ్ లో రామాయణ ఇతిహాసంలో 'రామాయణ' అనే సినిమా వస్తుంది. ఇక ఈ కథలో కీలకమైన రావణాసురిడి పాత్రలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నాడు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా స్టార్ట్ అయిన ఈ సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. కానీ ఈ సినిమాకు సంబంధించి కనీసం ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేయలేదు మేకర్స్. రణబీర్ రాముడు పాత్రలో నటిస్తుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇన్ని రోజులు ఈ సినిమా ఎలా ఉంటుందా అని ఎదుచూసిన మేకర్స్ చిన్న పాటి గ్లిమ్స్ తో వీడియో రిలీజ్ చేసారు. ఎవరెవరు ఏ ఏ పాత్రలు పోషిస్తున్నారో తెలియాజేస్తూ చివరిలో యష్ ను లుక్ ను చూపిస్తూ ఎండ్ లో రాముడుగా రణబీర్ ఎంట్రీ ఫ్రెమ్ ఓ రేంజ్ లో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే రామయణ ఇంట్రడక్షన్ ఊహించిన దానికి మించి ఉండబోతుందని తెలుస్తోంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్ టాప్ క్లాస్ ఉంది. భారీ బ్జడెట్ పై తెరకెక్కుతున్న 'రామాయణ' ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా రిలీజ్ కానుంది. సెకాండ్ పార్ట్ ను 2027 దీపావళికానుకగా రిలీజ్ చేస్తామని తెలిపారు.




# ధనుష్ అత్యుత్తమ నటుల్లో ఒకరు

## 'తేరే ఇష్క్ మే గురించి కృతి సనన్



కోలీవుడ్ హీరో ధనుష్ తన నటనతో ఇప్పటికే తమిళ ప్రేక్షకుల మనసులు గెలుచుకోగా.. అతని టాలెంట్ అక్కడే ఆగలేదు.. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ చక్కటి నటనతో తిరుగులేని మార్కెట్ సంపాదించు కున్నారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా, 'రాంజనా', 'అత్రంగి రే' తర్వాత ధనుష్ ఆనంద్ కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి అయిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృతి సనన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేస్తూ ధనుష్‌పై ప్రశంసల జల్లు కురిపించింది. నేను ఇప్పటి వరకు కలిసి పనిచేసిన అత్యుత్తమ నటుల్లో ధనుష్ ఒకరు. అతనితో పని చేయడం సంతోషంగా ఉంది. ఈ జర్నీ ఎంతో స్పెషల్‌గా మిగిలిపోతుంది' అని పేర్కొంది. అలాగే, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ గురించి కూడా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.. 'ఈ సినిమాకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు సర్. ఇది ఓ రోలర్ కోస్టర్ రైడ్‌లా వేగంగా పూర్తయిపోయింది' అని తెలిపింది. ఇది ధనుష్, కృతి సనన్ జంటగా నటిస్తున్న మొదటి సినిమా, అందుకే ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో మంచి క్యూరియాసిటీ నెలకొంది.

# హక్కుల కోసం పోరాడే తల్లి పాత్రే..మైసా

ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుస హిట్లతో దూసుకెళ్తున్న స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' ఇలా బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇక ఆమె తాజాగా నటించబోతున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మైసా. ఈ ప్రాజెక్టు నుంచి రష్మిక ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ అవుతుంది. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా రక్తంతో ముఖం, చేతిలో ఆయుధం, ముక్కుపుడకతో ఆమె లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. 'ధైర్యం ఆమె బలం..ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి..' అంటూ ఇచ్చిన హైప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక..'మైసా' అనే టైటిల్ అనౌన్స్ చేయగానే అందరిలోనూ ఓ ఆసక్తి నెలకొంది. అసలు మైసా అంటే ఏంటనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. రష్మిక లుక్‌కు ఈ పేరుకు సంబంధం ఏంటి? అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చే సాగింది. అయితే 'మైసా' అనే పదం వివిధ భాషల మూలాల నుంచి తీసుకున్నారు. స్వీడిష్, అరబిక్, జపనీస్, జార్జియన్ భాషల్లో 'మైసా' అనే పదానికి 'తల్లి' అని అర్థం. స్వేచ్ఛా భావాలతో, సహజ నాయకత్వంలో ముందుకు సాగిన ఓ సాహసవంతురాలి పాత్రకు ఇది సరైన టైటిల్ అని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక వారియర్ మదర్ కనిపించనున్నారు. గోండు తెగల పటిష్ఠమైన సామాజిక నేపథ్యం ఆధారంగా ఈ కథ సాగనుంది. ఈ తెగల హక్కుల కోసం పోరాడే ఓ తల్లిగా, నాయకురాలిగా రష్మిక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఆమె పాత్రలో ఉన్న తీవ్రత, ఎమోషన్‌ను ఫస్ట్ లుక్ స్పష్టంగా అర్ధమవుతుంది.







# విడుదలవుతున్న తమ్ముడు

## తమ్ముడు ప్రమోషన్లకు దూరంగా నితిన్

రాబిన్‌హుడ్ తర్వాత నితిన్ నుండి వస్తోన్న మూవీ తమ్ముడు. వేణు శ్రీరామ్ దర్శకుడు. ఈ శుక్రవారం థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాతో నితిన్ బౌన్స్ బ్యాక్ అవుతాడని మేకర్స్ గట్టిగానే చెబుతున్నారు. కానీ నితిన్ మాత్రం సైలెంట్‌గా స్మైల్ ఇస్తున్నాడు. చెప్పాలంటే పెద్దగా ప్రమోషన్లలో పార్టిసిపేట్ చేయడం లేదు. మరి ప్రమోషన్ల సంగతేంటీ అంటే వాటిని మేకర్స్‌తో పాటు హీరోయిన్స్ భుజానకెత్తుకున్నారు .సినిమా ఎనౌన్స్ మెంట్ నుండి రిలీజ్ వరకు మేకర్లతో పాటు భుజాన వేసుకుని చేస్తున్నారు హీరోయిన్స్. హాయ్, బై చెప్పామా అని కాకుండా అవసరమైనప్పుడల్లా లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక, సప్తమి గౌడలు తమ్ముడు టీమ్‌కి అండగా నిలుస్తున్నారు. దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి ప్రమోషన్లను చేస్తున్నారు. తమ్ముడు ఎనౌన్స్ మెంట్ నుండి ప్రీ రిలీజ్ ఈవెంట్స్ వరకు వరుస ఇంటర్వ్యూలు, ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మరి ఈ ప్రమోషన్లు ఎంత వరకు వర్కౌట్ అయ్యాయి అంటే సినిమాపై గట్టి బజ్ నడిచేలా ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగాయి. తమ్ముడు అటు దర్శకుడికి, ఇటు హీరోకి చాలా కీలకం. అలాంటిది నితిన్ ప్రమోషన్స్ ఏ లెవల్లో చేయాలి.. కానీ కామ్‌గా ఉంటున్నాడు. దీనికి కారణం రాబిన్ హుడ్ డిజాస్టర్. హిట్ కాంబోలో తెరకెక్కిన రాబిన్ హుడ్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్నాడు నితిన్. ఆ సినిమా ప్రమోషన్స్ లో ఎక్కడ చూసినా నితినే కనిపించాడు. కానీ ఆ సినిమా డిజిస్టార్ తో ఒక్కసారిగా డీలా పడిపోయాడు. ఇప్పుడు ప్రమోషన్లకు దూరంగా ఉండటానికి ఇదే కారణమంటున్నారు.

వెలుతురు
రాష్ట్రీయం । జాతీయం
https://epaper.velthuru.com
శుక్రవారం 4 జూలై 2025




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com